


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
RNI APTEL : 2023/88704




కర్నూలు సంపుటి : 03, సంచిక : 326 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ బుధవారం - 29 - జులై - 2026
Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


# అందరికీ ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ప్రెసిషన్ ఆంకాలజీ క్యాన్సర్ సెంటర్
- ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా ఒప్పందం
- ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా, ఇతర దిగ్గజ సంస్థల ఒప్పందం
- అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు
- ఊపిరితిత్తులు, రొమ్ము కేన్సర్ రోగులకు అధునాతన జన్యు పరీక్షలు
- దేశంలోనే తొలిసారిగా ప్రెసిషన్ ఆంకాలజీ విధానం ప్రారంభం
- అందరికీ ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. అంతర్జాతీయ ఫార్మా, బయోటెక్ దిగ్గజ సంస్థలైన ఆస్ట్రాజెనెకా, స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూర్ ఏఐ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందంలో భాగంగా, అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ ఆంకాలజీ విధానాన్ని ప్రారంభించనున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఆస్ట్రాజెనెకా ఇండియా, అమరావతిలో 'ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్'ను ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రం ద్వారా ముఖ్యంగా ఊపిరితిత్తులు, రొమ్ము కేన్సర్ రోగులకు అవసరమైన అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ సేవలను అందిస్తారు. దీనివల్ల కేన్సర్ చికిత్సలో కచ్చితమైన, వేగవంతమైన ఫలితాలు సాధించేందుకు వీలు కలుగుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర - మిగతా 2 లో

## జూరాలకు పోటెత్తుతున్న కృష్ణమ్మ



- శ్రీశైలం డ్యామ్ కు పెరుగుతున్న వరద ప్రవాహం
- కృష్ణానది ఎగువన కురుస్తున్న కుండపోత వర్షాలు
- జూరాల ప్రాజెక్టుకు 32 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- క్రస్ట్ గేట్లు ఎత్తేసిన అధికారులు.. శ్రీశైలం జలాశయానికి వరద

**అమరావతి :** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎల్ నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. అయినప్పటికీ కృష్ణానది మాత్రం జలకళను సంతరించుకుంటోంది. కృష్ణా నది ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న కుండపోత వర్షాలతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి గణనీయంగా పెరిగింది. వారం రోజులుగా ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక పరీవాహక ప్రాంతాల్లో విస్తారంగా వానలు పడుతుండటంతో - మిగతా 2 లో

- డీఎస్సీ ఉపాధ్యాయ నియామక



## మంత్రి నారా లోకేశ్‌కు పేర్ని నాని బహిరంగ సవాల్

ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న పేర్ని నాని

- డీఎస్సీ అవకతవకలపై చర్చకు రావాలని లోకేశ్ కు సవాల్
- చంద్రబాబు వస్తే చర్చకు జగన్ వస్తారని వ్యాఖ్య

**అమరావతి :** డీఎస్సీ ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయంటూ మంత్రి నారా లోకేశ్ పై మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తీవ్రస్థాయిలో - మిగతా 2 లో




## జపాన్‌ను వణికించిన భారీ భూకంపం

- సునామీ హెచ్చరిక జారీ
- జపాన్‌లోని కుమమోటోలో 7.1 తీవ్రతతో భారీ భూకంపం
- క్యుషు ద్వీపంలోని కుమమోటో సమీపంలో భూకంప కేంద్రం
- తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరిక

**ఢిల్లీ :** జపాన్‌లోని దక్షిణ ప్రాంతాన్ని మంగళవారం మధ్యాహ్నం భారీ భూకంపం వణికించింది. క్యుషు ద్వీపంలోని కుమమోటో ప్రిఫెక్చర్‌లో రిక్టర్ స్కేలుపై 7.1 తీవ్రతతో ఈ భూకంపం సంభవించింది. దీంతో జపాన్ వాతావరణ సంస్థ వెంటనే తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం ఈ భూకంపం సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. కుమమోటో నగర సమీప ప్రాంతం కేంద్రంగా, భూమికి 10 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు నమోదయ్యాయి. అరియాకే, - మిగతా 2 లో

## నేర చరిత్ర లేని వారిపై చర్యలు వద్దు




- విద్యార్థుల ఆందోళనలపై సుప్రీం కీలక ఆదేశాలు
- విద్యార్థుల ఆందోళనలపై సిట్ కు దిశానిర్దేశం
- అదుపులో ఉన్న మైనర్లను విడుదల చేయాలని ఆదేశం
- ఎలక్ట్రానిక్ ఆధారాలు భద్రపరచాలని సూచన
- కేంద్రం, ఏడు రాష్ట్రాలకు నోటీసులు

**ఢిల్లీ :** నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థుల ఆందోళనల సందర్భంగా పోలీసుల బలప్రయోగం, పోలీసులపై జరిగిన దాడులపై స్వతంత్ర దర్యాప్తు అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అలాగే నేర చరిత్ర లేని విద్యార్థి నిరసనకారులపై తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు - మిగతా 2 లో

## అట్టుడుకుతున్న పాక్ ఆక్రమిత కశ్మీర్

- కనీసం 20 మంది మృతి, పలువురికి గాయాలు
- పీఓకేలో లాంగ్ మార్చ్ సందర్భంగా హింస
- చర్చలు విఫలమవడంతో జేఏఏసీ ఆందోళన
- నిరసనకారులపై కాల్పుల ఆరోపణలు



**ఢిల్లీ :** పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 'జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ)' చేపట్టిన లాంగ్ మార్చ్ సందర్భంగా జరిగిన హింసలో కనీసం 20 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. జేఏఏసీ - మిగతా 2 లో

### ఒక అధికారిని ఎక్కడ నియమించాలనేది ప్రభుత్వ విచక్షణాధికారం


- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు
- ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తామన్న సీఎం



**హైదరాబాద్ :** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తక్షణం విధుల నుంచి తప్పించాలంటూ హైకోర్టు వెలువరించిన - మిగతా 2 లో

### మేం ఎవరికి ఏం అమ్మాలో ఎవరూ చెప్పనక్కర్లేదు

- టర్కీకి ఎఫ్-35 విమానాల విక్రయంపై నెతన్యాహుకు ట్రంప్ షాక్
- టర్కీకి ఎఫ్-35 ఫైటర్ జెట్లను విక్రయించడంపై నెతన్యాహు అభ్యంతరం
- టర్కీ తమకు నమ్మకమైన భాగస్వామి అన్న ట్రంప్



**ఢిల్లీ :** టర్కీకి ఎఫ్-35 ఫైటర్ జెట్లను విక్రయించడంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ - మిగతా 2 లో



## శివరాజ్ సింగ్ చౌహాన్ తో రేవంత్ రెడ్డి భేటీ

- 11.56 లక్షల ఇళ్లను కేటాయించాలని విన్నపం
- గత ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణ రంగం నిర్లక్ష్యానికి గురైందని కేంద్ర మంత్రికి తెలిపిన రేవంత్
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధి హామీ జాబితాలో చేర్చాలని విన్నపం
- గ్రామీణ కుటుంబాలను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలన్న సీఎం

**హైదరాబాద్ :** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ప్రత్యేకంగా - మిగతా 2 లో

## తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు
- తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం అవుతోందన్న రాంచందర్ రావు
- చదువుకున్న యువత పార్టీలో చేరుతున్నారని వెల్లడి
- సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వ్యాఖ్య



**హైదరాబాద్ :** తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ నేతృత్వంలో 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పాటు కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దక్షిణ తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం కావడం శుభపరిణామమని, చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో పార్టీలోకి చేరుతుండటం మార్పుకు సంకేతమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న ఆయన... అనేక దేశాలు క్రిస్టియన్, ముస్లిం దేశాలుగా మారినా సనాతన ధర్మాన్ని ఏ శక్తి నిర్మూలించలేక పోయిందని అన్నారు. ప్రస్తుతం యువజన ఉద్యమాల - మిగతా 2 లో

## ప్రతి సంవత్సరం ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లిస్తాం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- దిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి
- మీడియాతో మాట్లాడిన సీఎం
- యూనివర్సిటీలపై ఆధిపత్యం చలాయించాలని కేంద్రం యత్నిస్తోందని ఆరోపణ
- కేంద్ర చట్టాల మేరకు రాష్ట్రంలో ప్రక్షాళనపై యోచిస్తామని వెల్లడి



**హైదరాబాద్ :** దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ,, ఆఫ్‌లైన్‌లో పరీక్షల నిర్వహణ వల్ల సమస్యలు ఎక్కువ వస్తున్నాయని తెలిపారు. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో రాష్ట్ర పరిధి అధికారాలను కేంద్రం లాక్కునే ప్రయత్నం చేస్తోందని, యూనివర్సిటీలపై ఆధిపత్యం చలాయించాలని కేంద్రం యత్నిస్తోందని ఆరోపించారు. విద్య, వీలైనంత వరకు రాష్ట్ర పరిధిలో ఉంటే తప్పిదాలు జరగకుండా ఉంటాయని తెలిపారు. కేంద్ర చట్టాల మేరకు రాష్ట్రంలో ప్రక్షాళనపై ఆలోచిస్తామని సీఎం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టామని, రాష్ట్రంలో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించామని గుర్తు చేశారు. విద్యార్థులకు నమ్మకం కలిగించేలా ప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తోందని, గ్లోబరీనా వంటి సంస్థలు నాడు తెలంగాణలో అక్రమాలకు పాల్పడ్డాయని, నాటి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వల్ల సీబీఎస్‌ఈకి విస్తరించారని, - మిగతా 2 లో

# సంపాదకీయం

## వాఘా.. గుండెలు ఉప్పొంగలేదు!



చిన్నప్పటి నుంచి మన దేశ సరిహద్దుల గురించి వినీ చదివీ ఒక చరిత్ర విద్యార్థిగా ఉప్పొంగిపోయాను. ఉత్తరాన హిమాలయాలు మంచుతో నిండివుంటాయనీ-- కైబర్, బోలాన్ కనుమల గుండా ఇతర ప్రాంతాల నుంచి మన దేశంలోకి శతాబ్దాలుగా మానవ సంచారం జరిగిందని చదువుకుని, మాకు మేమే ఉత్తేజితులమయ్యాం. బౌద్ధ భిక్షువులే కాక హర్షుడి కాలం నుంచి హుయన్‌త్సాంగ్, అలెగ్జాండర్, రాహుల్ సాంకృత్యాయన్ వంటి ఎందరో మహనీయులు మానవ నాగరికతకు, సంస్కృతికి, చరిత్రకు వారధి కట్టారు. అదంతా మనసులో నిండివుండడంతో డెబ్బై మూడేళ్ల వయసులో పదిమందితో కలిసి హిమాలయాల సందర్శనానికి సాహసంతోనే బయలుదేరాం. వారిలో సగంమంది అరవైలు దాటినవాళ్లు. మిగిలినవాళు యాభైలలో ఉన్న యువకులు.ఇదంతా దేనికంటే-- ఈ వయసులో శ్రీనగర్ నుంచి లేహ్ మీదుగా నుబ్రావాలి, కృతుంగాపాస్, పాన్‌గాంగ్ సరస్సుదాకా ఆక్సిజన్ లెవల్స్‌తో ఇబ్బంది పడతామని తెలిసి కూడా సాహసించాం. పాన్‌గాంగ్ (చైనా సరిహద్దు) నుంచి కార్గిల్ (పాకిస్థాన్ సరిహద్దు) దాకా ప్రయాణించి అద్భుతమైన పర్వతాలను, మరోవైపు దిగంతాలను తలపించే లోయలను చూస్తూ-- ప్రమాదభరితమని తెలిసినా సంతోషంగా గడిపాం.ఇంత ఆనందంలో చివరి రోజు, చివరి ఘట్టం ఎంత దిగులుగా, నిరాశగా, నిస్పృహగా మిగిలిందంటే-- మా పదిహేను రోజుల యాత్రను నీరసపరిచింది. భారతీయులుగా 'వాఘా' సరిహద్దు సైనిక కవాతు చూడడం నిజంగా గర్వకారణం. మేమంతా ఎప్పటినుంచో ఆ బోర్డర్‌లో ప్రదర్శించే సైనిక కవాతు గురించి వినివున్నాం. నెట్‌లో చూసి కూడా ఎంతో ఉత్తేజితులం అయివున్నాం. అయితే మేము వెళ్లినరోజు అక్కడి ప్రదర్శన మాకు అత్యంత నిరాశను కలిగించింది. ఈ నెల తొమ్మిదో తేదీ అయిదు గంటలకల్లా ఆగమేఘాల మీద అక్కడికి చేరుకున్నాం. ఆ వేల మందిలో కూర్చునే చోటు దక్కించుకుని ప్రదర్శన కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాం. అయిదున్నరకు ప్రదర్శన ప్రారంభమవుతుందన్నారు, ఆరున్నరకు గానీ ప్రారంభం కాలేదు. అది కూడా ఎంత నిరాశ కలిగించిందో చెప్పలేం. అయిదున్నరకు సందర్శకుల నుంచి-- మహిళలను ప్రదర్శన జరిగే చోటుకు పిలిచారు. వారితో జాతీయ జెండా ప్రదర్శింపజేశారు. అంతవరకే అయితే ఫరవాలేదు. కానీ దేశభక్తితో కూడిన పాటలు పెట్టి మహిళలతో చేతులు ఊపుతూ ప్రదర్శన చేయించారు. అదీ పోనీ అనుకుంటే-- ఈ చేరిన మహిళలు ఆ కవాతు జరిగే ప్రదేశంలో బతుకమ్మలాడారు. కొందరైతే చేతులు పట్టుకుని 'ఒప్పుల కుప్ప' ఆడారు. అది చూస్తూ మాకు ఎంత ఆవేదన కలిగిందో చెప్పలేం.మహిళలను ప్రతి దానిలో భాగం చేయాలనే కాంక్ష కొద్దీ ఈ మధ్య రథయాత్రలు, దేవుడి ఊరేగింపుల ముందు, కోలాటాలూ వేయించడం-- ఇది ఏ సంస్కృతో తెలియదుగానీ దిగువ మధ్యతరగతి స్త్రీలు ఈ ప్రదర్శనలకు ఆలంబన కావడం దురదృష్టం. గుడిలో పూజాకైంకర్యాలు చేసే దేవదాసీలను నిషేధించి-- వీధి ఊరేగింపుల్లో భక్తి పేరుతో ఎందుకు వీరిని తెస్తున్నారో అర్థం కావడం లేదు. దానినే సహించలేని సమాజికులుగా 'వాఘా' బోర్డర్ సైనిక కవాతు సందర్భంగా కూడా మహిళలను ఆ ట్రాక్‌లోకి ఆహ్వానించి ప్రదర్శనను ఇంత పేలవంగా, అగౌరవంగా జరపడం శోచనీయంగా భావిస్తున్నాం. చివరికి నెట్‌లో చూసినపాటి ప్రదర్శన కూడా లేకుండా సైనిక కవాతు ముగించారు. బోర్డర్ గేట్లు తీయడం లేదు. ఇరువైపుల సైనికుల కరచాలనం లేదు. ఇదంతా అనకూడదుగానీ ఏదో విన్యాసం కింద తయారయింది.భారతీయ పౌరులందరికీ దేశభక్తి ఎంతో మహోన్నతమైనది. ఆ మాట తలుచుకుంటే గుండెలు ఉప్పొంగుతాయి. దానికి ప్రతీక అయిన 'వాఘా బోర్డర్' కవాతును ఆ రోజు అలా చూడటం నాకు ఎంతో బాధాకరంగా అనిపించింది. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిని సరిదిద్దుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## అందరికీ ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి - ప్రజలందరికీ అందుబాటు ధరల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు తీసుకురావడమే ఈ ఒప్పందం లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం వైద్య సేవలే కాకుండా, ఫార్మా, బయోటెక్నాలజీ రంగాల్లో క్వాంటం స్థాయి పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ ఒప్పందంతో ఏపీ ఆరోగ్య, పరిశోధన రంగాలకు కొత్త ఊపు వస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

## జూరాలకు పోటెత్తుతున్న కృష్ణమ్మ

మొదటిపేజీ తరువాయి - జూరాలకు ఇన్‌ఫ్లో భారీగా వచ్చి చేరుతోంది.ప్రస్తుతం జూరాల ప్రాజెక్టుకు 32,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా... అధికారులు క్రస్ట్ గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లే దాదాపు 30,700 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి ప్రవాహం నిలకడగా కొనసాగుతుండటంతో దిగువన ఉన్న శ్రీశైలం జలాశయానికి కృష్ణమ్మ వేగంగా చేరుతోంది.మహారాష్ట్ర, కర్ణాటకలోని పశ్చిమ కనుమలతో పాటు భీమా నది పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భీమా నది ప్రవాహాలు కూడా తోడైతే జూరాలకు ఇన్‌ఫ్లోలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఎగువ నుంచి వచ్చే ప్రవాహం భారీగా పెరిగే సూచనలు కనిపించడంతో, రాబోయే రోజుల్లో శ్రీశైలానికి మరింత జలకళ రానుందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## శివరాజ్ సింగ్ చౌహాన్ తో రేవంత్ రెడ్డి భేటీ

మొదటిపేజీ తరువాయి - సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలక గ్రామీణాభివృద్ధి అంశాలు, గృహ నిర్మాణం, ఉపాధి హామీ పథకాల విస్తరణపై సుదీర్ఘంగా చర్చించారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గ్రామీణ గృహనిర్మాణ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి రేవంత్ వివరించారు. ఈసారి నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు 'ప్రధాని ఆవాస్ యోజన - గ్రామీణ్' 2.0 కింద తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లను కేటాయించాలని కోరారు. అదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధి హామీ జాబితాలో చేర్చి, దానిద్వారా లబ్ధిదారులకు 90 రోజుల పాటు పని కల్పించి ఆర్థిక భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు, ఎల్‌నినో ప్రతికూల పరిస్థితుల వల్ల దెబ్బతింటున్న గ్రామీణ కుటుంబాలను, రైతులను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకం పరిధిని విస్తరించాలని రేవంత్ రెడ్డి కోరారు. కూరగాయల పందిళ్లు, పశుగ్రాస ప్లాట్ల పెంపకం, మల్బరీ తోటలు, పట్టు పురుగుల పెంపక షెడ్ల నిర్మాణాలతో పాటు భూముల అభివృద్ధి, నీటి సంరక్షణ పనులను ఈ పథకం కింద అనుమతించాలని కోరారు. అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న వ్యవసాయ భూముల పునరుద్ధరణ పనులను కూడా ఇందులో చేర్చి, రైతాంగానికి, గ్రామీణ ఉపాధి రంగానికి కేంద్రం తగిన సహాయసహకారాలు అందించాలని విన్నవించారు.

## ఒక అధికారిని ఎక్కడ నియమించాలనేది ప్రభుత్వ విచక్షణాధికారం



మొదటిపేజీ తరువాయి - ఆదేశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ ఉత్తర్వులను సమీక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని, ఆ సంస్థను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా అనేది తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణ అని అభివర్ణించారు. ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియా వేదికగా ఏజెన్సీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు."బతుకమ్మ కుంటను ఆక్రమించింది పేదలా లేక పెద్దలా ఒక బీఆర్ఎస్ నేత అక్కడ 10 ఎకరాలు కబ్జా చేశారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా గండిపేట చెరువు వద్ద కూల్చివేసినవి సామాన్యుల నిర్మాణాలా" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.కబ్జాదారులను రక్షించేందుకు భారీగా నిధులు వెచ్చిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైడ్రా విషయంలో ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, ఒక అధికారిని ఎక్కడ నియమించాలన్నది ప్రభుత్వ విచక్షణాధికారమని ఆయన పేర్కొన్నారు. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

# నేర చరిత్ర లేని వారిపై చర్యలు వద్దు



మొదటిపేజీ తరువాయి - ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. పిటిషనర్ల ఆరోపణలు ప్రాథమికంగా స్వతంత్ర, నిష్పాక్షిక దర్యాప్తు అవసరాన్ని సూచిస్తున్నాయని పేర్కొంది. ఈ అంశంపై కేంద్రంతో పాటు అసోం, బీహార్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.ఆందోళనల సందర్భంగా అదుపులోకి తీసుకున్న మైనర్లను వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేవలం నిరసనల్లో పాల్గొన్నారనే కారణంతో అరెస్టు చేసిన లేదా అదుపులో ఉంచిన విద్యార్థులకు నేర చరిత్ర లేకపోతే వారిని కూడా విడుదల చేయాలని స్పష్టం చేసింది. అయితే క్రిమినల్ నేపథ్యం ఉన్న వారికి ఈ రక్షణ వర్తించదని పేర్కొంది.ఆందోళనలకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు, డ్రోన్ వీడియోలు, బాడీ కెమెరా రికార్డింగులు, వైర్‌లెస్ కమ్యూనికేషన్ వివరాలు, పీసీఆర్ లాగ్‌లు సహా అన్ని ఎలక్ట్రానిక్ ఆధారాలను భద్రపరచాలని ధర్మాసనం ఆదేశించింది. విద్యార్థుల వ్యక్తిగత సమాచారం, డిజిటల్ డేటాను కూడా భద్రపరచాలని, అయితే ప్రస్తుతానికి వాటిని బహిర్గతం చేయవద్దని స్పష్టం చేసింది.పోలీసు సిబ్బందిపై జరిగిన దాడులపైనా సమగ్ర దర్యాప్తు అవసరమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. సుమారు 250 మంది పోలీసులకు కూడా గాయాలయ్యాయని తెలిపారు. నిరసనల్లో సంఘవిద్రోహ శక్తులు చొరబడి ఉండే అవకాశం ఉందని, నిజానిజాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కేసు విచారణను సుప్రీంకోర్టు వచ్చే వారానికి వాయిదా వేసింది.

## మంత్రి నారా లోకేశ్ కు పేర్ని నాని బహిరంగ సవాల్

మొదటిపేజీ తరువాయి - విరుచుకుపడ్డారు. డీఎస్సీ అవకతవకలపై బహిరంగ చర్చకు రావలసిందిగా ఆయన లోకేశ్ కు సవాల్ విసిరారు. ఒకవేళ చర్చకు ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తే వైసీపీ నుంచి జగన్ వస్తారని... లోకేశ్ వస్తే స్వయంగా తానే ఎదుర్కొంటానని స్పష్టం చేశారు.డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువత జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని పేర్ని నాని ఆరోపించారు. ప్రభుత్వం దీనిని 'మెగా డీఎస్సీ' అని ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, లోపల జరిగిన అక్రమాల వల్ల ఇది 'దగా డీఎస్సీ'గా మారిందని మండిపడ్డారు. మంత్రిగా లోకేశ్ విద్యాశాఖ బాధ్యతలను పక్కనబెట్టి మిగిలిన అన్ని శాఖల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని విమర్శించారు. కొంచెమైనా నైతికత ఉంటే ఈ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు, డీఎస్సీ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించి మంత్రి పదవికి లోకేశ్ రాజీనామా చేసేంత వరకు తమ పోరాటం ఆగేది లేదని హెచ్చరించారు. చంద్రబాబు ప్రభుత్వం కేవలం తమ సొంత ప్రచార సాధనాలు, పత్రికల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఎమ్మెల్యే బొండా ఉమ మంత్రి పదవి కోసం తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్నారంటూ చేశారు.

## జపాన్‌ను వణికించిన భారీ భూకంపం

మొదటిపేజీ తరువాయి - యత్సుషిరో సముద్ర తీరాల్లో సుమారు ఒక మీటర్ ఎత్తున అలలు ఎగిసిపడే ముప్పు ఉందని, ప్రజలందరూ తీరానికి దూరంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు హెచ్చరించారు. భూకంపం కారణంగా కుమమోటో ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. భద్రతా కారణాల దృష్ట్యా బుల్లెట్ రైళ్లతో సహా అన్ని రైలు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేశారు. క్యుషు ద్వీపంలోని కుమమోటో, నాగసాకి, కగోషిమా, ఫుకుయోకా, సాగా, ఒయిటా, మియాజాకి ప్రాంతాల్లో జపాన్ ప్రభుత్వం తదుపరి అత్యవసర భూకంప హెచ్చరికలను జారీ చేసింది.జపాన్‌లో ప్రతి ఏటా వందలాది భూకంపాలు సంభవిస్తుంటాయి. ప్రపంచవ్యాప్తంగా సంభవించే భూకంపాలలో దాదాపు 18 శాతం జపాన్‌లోనే నమోదవుతుంటాయి. వీటిలో అత్యధిక శాతం స్వల్ప తీవ్రత కలిగినవే అయినప్పటికీ, కొన్నిసార్లు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. 2011లో రిక్టర్ స్కేలుపై 9.0 తీవ్రతతో సంభవించిన వినాశకర భూకంప వల్ల సుమారు 18,500 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది ఏప్రిల్ 20న జపాన్ ఉత్తర ప్రాంతంలో 7.7 తీవ్రతతో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే.

## అట్టుడుకుతున్న పాక్ ఆక్రమిత కశ్మీర్

మొదటిపేజీ తరువాయి - మంగళవారం ఎక్స్‌లో చేసిన పోస్టు ప్రకారం.. లాంగ్ మార్చ్ బృందాలు రావల్‌కోట్‌కు చేరుకున్నాయి. ఇప్పటివరకు 19 మంది మృతుల గుర్తింపును నిర్ధారించామని తెలిపింది. తలకు బుల్లెట్ గాయం అయిన మరో వ్యక్తి వద్ద గుర్తింపు పత్రాలు లేకపోవడంతో మొత్తం మృతుల సంఖ్య 20కి చేరిందని పేర్కొంది. పరిస్థితులు సాధారణమైన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడిస్తామని తెలిపింది.జేఏఏసీ, పాకిస్థాన్ అధికారుల మధ్య చర్చలు విఫలం కావడంతో ఈ లాంగ్ మార్చ్ చేపట్టారు. ఆదివారం మీర్‌పూర్ డివిజన్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ సోమవారం ముజఫరాబాద్ వైపు సాగింది. మరోవైపు పాక్ భద్రతా బలగాలు శాంతియుత నిరసనకారులపై సోమవారం సాయంత్రం కాల్పులు, టియర్ గ్యాస్, భారీ బలప్రయోగానికి పాల్పడ్డాయని 'యునైటెడ్ కశ్మీర్ పీపుల్స్ నేషనల్ పార్టీ' (యూకేపీఎన్‌పీ) ఆరోపించింది. దీంతో పలువురు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారని పేర్కొంది.ఈ ఘటనపై ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు వెంటనే జోక్యం చేసుకోవాలని యూకేపీఎన్‌పీ కోరింది. శాంతియుత నిరసనకారులపై కాల్పులు, అధిక బలప్రయోగాన్ని నిలిపివేయాలని పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేసింది. మరోవైపు పీఓకేలో జరుగుతున్న నిరసనలపై భారత విదేశాంగ శాఖ గత నెల స్పందించింది. అక్కడ పోలీసుల దౌర్జన్యాల్లో పలువురు మరణించారని, అనేక మంది గాయపడ్డారని పేర్కొంటూ పాకిస్థాన్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా నిలపాలని ఆశిస్తున్నట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

## మేం ఎవరికి ఏం అమ్మాలో ఎవరూ చెప్పనక్కర్లేదు

మొదటిపేజీ తరువాయి - నెతన్యాహు వ్యక్తం చేసిన అభ్యంతరాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా తోసిపుచ్చారు. తాము ఎవరికి ఏ ఆయుధాలు అమ్మాలో ఎవరూ తమకు చెప్పాల్సిన అవసరం లేదని ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఇజ్రాయెల్ ప్రధానితో భేటీకి ముందు రోజు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం అంతర్జాతీయంగా తీవ్ర ప్రాధాన్యత సంతరించుకుంది. టర్కీ ప్రెసిడెంట్ రెజెప్ తయ్యిప్ ఎర్డోగాన్‌ను తన మంచి మిత్రుడిగా అభివర్ణించిన ట్రంప్... టర్కీ తమకు అత్యంత విలువైన, నమ్మకమైన భాగస్వామి అని కొనియాడారు.అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, టర్కీ తీవ్రవాద భావజాలంతో కూడిన పాలనలో ఉందని, అలాంటి దేశానికి ఎఫ్-35 యుద్ధ విమానాలను విక్రయిస్తే పశ్చిమాసియాలో సైనిక సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ విమర్శలకు ట్రంప్ ఘాటుగా స్పందిస్తూ, ఇజ్రాయెల్‌కు టర్కీపై మంచి అభిప్రాయం లేకపోవచ్చు కానీ తన విషయంలో మాత్రం టర్కీ ఎంతో నమ్మకంగా వ్యవహరించిందని స్పష్టం చేశారు.

## "ప్రతి సంవత్సరం ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లిస్తాం

మొదటిపేజీ తరువాయి - గ్లోబరీనా వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర చట్టాల మేరకు రాష్ట్రంలో చట్టాలు రూపొందిస్తామని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కొట్టేయాలని చూసిన సంస్థలపై విచారణ జరుగుతోందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బకాయి పెట్టిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ రూ.8 వేల కోట్లు భారంగా మారిందని అన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ తాము ఇవ్వట్లేదనే భ్రమలు కల్పించే యత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై రామచందర్‌రావు, ఆర్.కృష్ణయ్య పదేపదే ప్రశ్నిస్తున్నారని తెలిపారు.ఏపీలో రూ.10 వేల కోట్ల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, ఆర్.కృష్ణయ్య ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఏపీ రాష్ట్రంలో బకాయిలపై మాట్లాడరని సీఎం తెలిపారు. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని, అక్కడ బకాయిలపై మాట్లాడాలని, ఏపీలో ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లించాక తెలంగాణ గురించి మాట్లాడితే బాగుంటుందని సూచించారు. ఏ ఏడాదికి సంబంధించిన బకాయిలు అదే ఏడాది చెల్లిస్తామని, ఏటా ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లించేందుకు ప్రణాళికలు రచించామని, భవిష్యత్తులో ఫీజు రీఎంబర్స్‌మెంట్ సమస్య తెలంగాణలో ఉండదని స్పష్టం చేశారు.విద్యాశాఖలో రాష్ట్ర పరిధి అధికారాలను కేంద్రం లాక్కునే ప్రయత్నం. యూనివర్సిటీలపై ఆధిపత్యం చలాయించాలని కేంద్రం యత్నిస్తోంది. విద్య వీలైనంత వరకు రాష్ట్ర పరిధిలో ఉంటే తప్పిదాలు జరగకుండా ఉంటాయి. కేంద్ర చట్టాల మేరకు రాష్ట్రంలో ప్రక్షాళనపై యోచిస్తాం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టాం.రాష్ట్రంలో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాం. విద్యార్థులకు నమ్మకం కలిగించేలా ప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తోందన్న సీఎం రేవంత్ రెడ్డి.

## తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే



మొదటిపేజీ తరువాయి - ముసుగులో విదేశీ నిధులు సేకరిస్తూ దేశాన్ని విభజించేందుకు కొన్ని కుట్రలు సాగుతున్నాయని, దేశ సమగ్రతను కాపాడుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది ప్రతి పదేళ్లకు ఒకసారి సాధారణంగా జరిగే ప్రక్రియ మాత్రమేనని, దీనిని అడ్డుపెట్టుకుని అనవసర భయాందోళనలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి ఒడిదుడుకులను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# ఏపీపై ఎల్‌నినో పంజా.. సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

**ఏపీపై ఎల్‌నినో తీవ్ర ప్రభావం.. జూలైలో 69 శాతం లోటు వర్షపాతం**

**రానున్న నెలల్లో 40 శాతం వరకు వర్షాభావ పరిస్థితులు**

**పత్తి, వరి పంటలపై ప్రభావం.. 122 మండలాలను గుర్తించిన ప్రభుత్వం**

**పంటల రక్షణకు అత్యవసర ప్రణాళిక.. ప్రత్యామ్నాయాలపై దృష్టి**



పశుగ్రాసానికి కొరత లేదు.. 5 నెలలకు సరిపడా నిల్వలు సిద్ధం

ఆంధ్రప్రదేశ్‌పై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా చూపుతోంది. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, నీటిపారుదల శాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమీక్షకు మంత్రి అచ్చెన్నాయుడు జూమ్ ద్వారా హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు పరిస్థితి తీవ్రతను ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో జూలై నెలలో ఏకంగా 69 శాతం లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. రాబోయే మూడు నెలల్లో సగటున 35 నుంచి 40 శాతం వరకు వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. జూన్ నుంచి నవంబర్ మధ్య కాలంలో సాధారణంగా 844 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఈసారి కేవలం 551 మి.మీ మాత్రమే కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంచనాలకు మించి ఎల్‌నినో ప్రభావం ఉండబోతోందని అధికారులు స్పష్టం చేశారు.ఈ ప్రభావం అన్ని జిల్లాల్లో ఉన్నప్పటికీ ముఖ్యంగా పశ్చిమ గోదావరి, ప్రకాశం, అన్నమయ్య, కృష్ణా, కడప జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు ఎక్కువగా ఉంటాయని అధికారులు తెలిపారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.78 లక్షల హెక్టార్లలో పత్తి, 1.07 లక్షల హెక్టార్లలో వరి పంటలపై తీవ్ర ప్రభావం పడుతుందని అంచనా వేశారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో వరి పంటకు ఎక్కువ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పడంతో, వంశధార జలాలను తరలించి పంటలను కాపాడేందుకు ప్రయత్నించాలని సీఎం చంద్రబాబు సూచించారు.ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో 122 హై రిస్క్ మండలాలను గుర్తించిందని అధికారులు తెలిపారు. ఈ మండలాల్లో బోరు బావుల ఆధారంగా పంటలను కాపాడుకునే అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు ఆగస్ట్ 3 నుంచి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు, వరికి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించేలా అత్యవసర విత్తన ప్రణాళికను సిద్ధం చేసినట్లు అధికారులు వివరించారు.ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద నమోదుకు ఈ నెల 31 వరకు గడువు ఉందని, వరి పంటకు మాత్రం ఆగస్ట్ 15 వరకు సమయం ఉందని అధికారులు గుర్తుచేశారు. మరోవైపు, పశుగ్రాసానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఐదు నెలలకు సరిపడా 286.30 లక్షల మెట్రిక్ టన్నుల గ్రాసాన్ని అందుబాటులో ఉంచామని పశుసంవర్ధక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

# హైదరాబాద్‌లో భారీవర్షంతో చెరువుల్లా మారిన రహదారులు

**కిలోమీటర్ల మేర నిలిచిన ట్రాఫిక్**

**హైదరాబాద్ నగరంలో ఒక్కసారిగా భారీ వర్షం**

**కురిసిన భారీవర్షంతో రహదారులన్నీ జలమయం**

**పలుచోట్ల పొంగి పొర్లుతున్న డ్రైనేజీలు**

**ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు**



హైదరాబాద్ నగరంలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి ఆకాశం పూర్తిగా మేఘావృతం కాగా ఒక్కసారిగా వర్షం మొదలైంది. మొదట రాజేంద్ర నగర్‌లో ప్రారంభమైన వాన క్రమంగా నగరమంతా విస్తరిస్తూ వచ్చింది. అక్కడక్కడా భారీగా, కొన్ని చోట్ల మోస్తరుగా కురుస్తూ భాగ్యనగరాన్ని తడిపేసింది.ఒక్కసారిగా కురిసిన భారీవర్షంతో రహదారులు జలమయమయ్యాయి. పలుచోట్ల డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ముషీరాబాద్‌లో అత్యధికంగా 31 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.మాదాపూర్, గచ్చిబౌలి రాయదుర్గం ప్రాంతాల్లో సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి. వాన నీటితో రోడ్లు మునగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మాదాపూర్, కేపీహెచ్‌బీ మార్గంలో, మాదాపూర్ ఐకియా బయోడైవర్సిటీ మార్గంలో గచ్చిబౌలి రాయదుర్గం మార్గంలో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. కిలోమీటర్ దూరానికి గంట సమయం పడుతోంది.రాజేంద్రనగర్, అత్తాపూర్, హైదర్‌గూడా, ఉప్పరపల్లి, లంగర్‌హౌస్, కార్వాన్ తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టడంతో రహదారులు జలమయమయ్యాయి. ఇదే సమయంలో కార్యాలయాలు ముగిసే వేళ కావడంతో రోడ్లపై నీరు నిలిచి చెరువుల్లా మారాయి. దీంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ నెమ్మదిగా సాగగా, ద్విచక్ర వాహనదారులు వర్షంలో తడుస్తూ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఇబ్బందిపడ్డారు. హైదర్‌గూడా టీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే ఫ్లైఓవర్ కింద, పిల్లర్ నంబర్--216 సమీపంలో రోడ్డుపై భారీగా వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్ నెమ్మదిగా సాగుతోంది.కేపీహెచ్‌బీ, నిజాంపేట్, బాచుపల్లి, ప్రాంతాల్లో ట్రాఫిక్ నెమ్మదిగా సాగుతోంది. ట్రాఫిక్ సమస్యలతో చాలామంది మెట్రోను ఆశ్రయించారు. దీంతో మెట్రో రైళ్లు, స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. కోఠిలో భారీ వర్షం పడడంతో రహదారులపై భారీగా నీరు చేరి ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రాఫిక్‌లో అంబులెన్స్ కొద్దిసేపు చిక్కుకుపోయింది.దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో దంచికొడుతున్న వర్షంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోతున్నాయి. దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట, సరూర్ నగర్, కర్మాన్ ఘాట్, మలక్‌పేట్, చాదర్ ఘాట్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షంతో పలు రహదారులు జలమయమయ్యాయి. ముఖ్యంగా చాదర్‌ఘాట్ నుంచి మలక్‌పేట్ రైల్వే అండర్‌పాస్ వరకు భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చాదర్‌ఘాట్ నుంచి మలక్‌పేట్ రైల్వే అండర్‌పాస్ వరకు వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరాయి.కార్యాలయాల నుంచి ఇళ్లకు బయలుదేరిన ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం కొనసాగుతుండటంతో వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాలని, వీలైతే ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు.భారీవర్షం ప్రారంభంకాగానే జీహెచ్‌ఎంసీ, ఫైర్, హైడ్రా సిబ్బంది అప్రమత్తమయ్యారు. నీరు నిలిచే ప్రాంతాల్లో వర్షపు నీటిని తొలగించే పనులను వేగవంతం చేశారు. నగరంలో వర్షాల ప్రభావం కొనసాగొచ్చని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది.

## అయోధ్య పేరుతో

## రూ.200 కోట్లు దోచారు: సిపిఐ ఈశ్వరయ్య సంచలన ఆరోపణ



మంత్రాలయం,శివసూర్య, జూలై 28:మారుతున్న సమాజానికి అనుగుణంగా పోరాటాలు ఉండాలని, పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు.మంగళవారం మంత్రాలయంలో మూడు రోజుల పాటు జరగనున్న సీపీఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు శిక్షణా తరగతుల హాలు వద్ద సీనియర్ నాయకులు పంపన్న గౌడ్ సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అధ్యక్షత వహించారు.12 సంవత్సరాల మోడీ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఈశ్వరయ్య విమర్శించారు. అయోధ్య శ్రీరామున్ని బిజెపి నాయకులు మోసం చేసి రూ.200 కోట్ల నిధులు, బంగారం, వెండి దోచుకున్నారని ఆరోపించారు. దొంగతనానికి బాధ్యులెవరో చెప్పడం లేదని మండిపడ్డారు. దేశంలో మహిళలు, బాలికలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, "బేటీ బచావో – బేటీ పడావో" ఎక్కడని ప్రశ్నించారు. జర్నలిస్టులు, మేధావులపై దాడులు చేసి అర్బన్ నక్సల్స్ గా ముద్ర వేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రం అప్పులపాలైందని, చంద్రబాబు అరచేతిలో స్వర్గం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. తండ్రీ కొడుకులు కార్పొరేట్ కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తిరుపతి వెంకన్న లడ్డులో కల్తీ జరిగితే బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. చంద్రబాబు మోడీని పొగడ్తలతో ముంచెత్తుతున్నారని అన్నారు.దోపిడీ, కుల రాజకీయాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా, బుర్జువా రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి పార్టీ బలాన్ని నిరూపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆగస్టు 6 నుండి 15 వరకు దేశవ్యాప్త పాదయాత్రలు, సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.ఇటీవల మృతి చెందిన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, సీనియర్ నాయకులు దశరథ రామయ్య, ప్రభాకర్, రామారావులకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, రామచంద్రయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, సీనియర్ నాయకులు భీమలింగప్ప, జగన్నాథం, పంపన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారుల గేయాలు కార్యకర్తలను ఉత్తేజపరిచాయి.



## 50 కోట్లతో నిల్వ జలాశయం నిర్మిస్తాం:

## శ్రీ సుబుధేంద్ర తీర్థ శ్రీపాదులవారు



మంత్రాలయం,శివసూర్య, జూలై 28:తుంగభద్ర నదిలో వరదలు వచ్చినప్పుడు నీటిని నిల్వ చేయడానికి, వేసవిలో నీటి కొరతకు శాశ్వత పరిష్కారంగా 50 కోట్ల రూపాయలతో నిల్వ జలాశయం నిర్మిస్తామని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు పరమపూజ్య 108 శ్రీ సుబుధేంద్ర తీర్థ శ్రీపాదులవారు ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకు హెచ్ఎఎల్ సంస్థ సామాజిక బాధ్యత నిధుల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.తమ ఆదేశాల మేరకు బెంగళూరుకు చెందిన ఈఐటి సంస్థ ప్రాజెక్టు నివేదిక మరియు రూపకల్పనలు సిద్ధం చేసిందని పీఠాధిపతులు వెల్లడించారు. మొత్తం 40 ఎకరాల విస్తీర్ణంలో 20.67 మిలియన్ క్యూబిక్ అడుగుల సామర్థ్యంతో ఈ జలాశయాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. 2057 సంవత్సరం వరకు మంత్రాలయం భక్తులు మరియు స్థానికుల తాగునీటి అవసరాలను తీర్చేలా ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు.తుంగభద్ర నది నుండి నీటిని తీసుకునేందుకు 160 కిలో వాట్ విద్యుత్ మరియు 160 గుర్రపు శక్తి సామర్థ్యం గల నిలువు టర్బైన్ పంపులను ఏర్పాటు చేస్తామని వివరించారు. వరద సమయంలో నీటిని నిల్వ చేసి, వేసవిలో ఉపయోగించే విధంగా ఈ వ్యవస్థ ఉంటుందని తెలిపారు.ఈ నిల్వ జలాశయం నిర్మాణంతో ప్రతి సంవత్సరం వేసవిలో ఎదురయ్యే తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, లక్షలాది మంది భక్తులకు ఎంతో ఉపయోగపడుతుందని పీఠాధిపతులు ఆశాభావం వ్యక్తం చేశారు.భూమి పూజ కార్యక్రమంరాబోయే 30.07.2026 గురువారం నాడు హెచ్ఎఎల్ సంస్థ అధ్యక్షుడు మరియు నిర్వహణాధికారి గైరీష్ ఆర్.కె సమక్షంలో భూమి పూజ జరగనుందని పీఠాధిపతులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మఠం పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని చెప్పారు.

## హెల్మెట్, లైసెన్స్ తప్పనిసరి: ఎస్సై మల్లికార్జున స్పెషల్ డ్రైవ్



మంత్రాలయం, శివసూర్య, జూలై 28:రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు మంత్రాలయం ఎస్సై మల్లికార్జున తన సిబ్బందితో కలిసి మంత్రాలయం శివారు ప్రాంతంలో రాత్రి వేళ వాహన తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ పత్రాలు లేని వాహనాలను గుర్తించి జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అదే సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు కూడా నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగరాజుపురం, పూలసారి గ్రామాలలో

## పొలం పిలుస్తుంది కార్యక్రమం మెళియాపుట్టి,



శివ సూర్య జూలై 28: మెళియాపుట్టి మండలం పూలసార, గంగరాజుపురం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు వై శారద హాజరై రైతులకు తగు సలహాలు సూచనలు చేశారు. ముందుగా క్షేత్ర పరిశీలన చేసి రైతులతో గ్రామసభ నిర్వహించి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రైతులు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరంగా తెలియజేశారు. అలాగే ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ప్రతి రైతు కూడా వరి పంటకు పంటల భీమా చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బ్యాంకుల ద్వారా లోను తీసుకున్న రైతులు బ్యాంకుల ద్వారా ప్రీమియం చెల్లించుకోవాలని కోరారు.అలాగే బ్యాంకులో రుణాలు తీసుకోకపోయిన రైతులు దగ్గర్లో ఉన్న మీసేవ /సిఎస్సి సెంటరు ద్వారా పంటల భీమా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎకరాకు వరి పంటకి 160 రూపాయలు పంటల భీమా ప్రీమియం చెల్లించి ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ఎన్రోల్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఆగస్టు 15వ తేదీలోగా ప్రతి రైతు కూడా పంటల భీమా కి నమోదు చేసుకోవాలని కోరారు. పంటలు బీమా నమోదు చేసుకున్న రైతులకు ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంట నష్టం జరిగితే పంటల బీమా వర్తిస్తుంది అని తెలియజేశారు. అనంతరం రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న వివిధ పథకాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం మెళియాపుట్టి మండలంలో ఉన్న వివిధ బ్యాంకుల మేనేజర్లను సంప్రదించి లోన్ తీసుకున్న రైతులకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో ఎన్రోల్మెంట్ చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నంబాల వెంకట్రావు, ఎంపీటీసీ ప్రతినిధి కదంబాల పైడిరాజు, వంజంగి రమేష్, సర్పంచ్ ప్రతినిధి వి శంకర్రావు, బూర్ల రిషికేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు, యమునా,త్రినాథ్, ఏ పి సి ఎఫ్ సిబ్బంది ,కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## డోర్ టు డోర్ కార్యక్రమం 'ఇంటింటికీ తెలుగుదేశం' అభివృద్ధి



మెళియాపుట్టి, శివ సూర్య, జులై 28: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో మెళియాపుట్టి మండలం పెద్ద లక్ష్మీపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, పార్లమెంటరీ అధికార ప్రతినిధి బూర్ల లలిత కుమారి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా 45 రోజుల పాటు నిర్వహించనుండగా, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించనున్నారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న కార్యక్రమాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్–6' హామీలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, వృద్ధులు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల అభిప్రాయాలను కూడా సేకరించి, స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రతి గ్రామం, వార్డు, బూత్ స్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు బిఎల్ఎ బూర్ల ఋషికేశవరావు, మడపాల శశి భూషణ్ రావు, మడపాల తిరుపతిరావు, వంజంగి రమేష్, మలగాపు ఆనందరావు, మలగాపు దాలయ్య, తెంబూరు సింహాద్రి, అడపాల తేజేశ్వరరావు, అదపాకల నూకరాజు పాల్గొన్నారు.

## 2 సంవత్సరాల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తూ

## ఇంటింటికి (డోర్ టు డోర్) కార్యక్రమంలో పాల్గొన్న

శాసనసభ్యులు మామిడి గోవిందరావు

--- సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎమ్మెల్యే



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 28: పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఇంటింటి (డోర్ టు డోర్) కార్యక్రమంలో పాల్గొన్నారు. కొరసవాడ గ్రామ పంచాయతీ 44 బూత్ లో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటికీ (డోర్ టు డోర్) కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలు , భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజలతో నేరుగా మమేకమై అవగాహన కల్పించారు.అలాగే ప్రజల సమస్యలు,సూచనలు తెలుసుకొని,వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆశీస్సులు,సహకారంతో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్చార్జులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల నివాస స్థలాలు కి వస్తే సహించేది లేదు

---ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తాం

---ఇల్లయిపురం ఆదివాసీ గ్రామస్తులకు న్యాయం చేయాలి

---గిరిజనుల భూములు యెన్ని తేజేశ్వరరావు, యెన్ని లక్ష్మీనారాయణ అనే గిరిజనేతరుల చేతుల్లోకి ఎలా వెళ్లాయో ప్రభుత్వం నిగ్గు తేల్చాలి

--ఎన్నడూ మా భూముల వైపు కన్నెత్తి చూడని వ్యక్తులను మా భూములు వారికి ఎలా అయ్యాయి

---ఆదివాసీ సేన, ఆదివాసీ (గిరిజన) చైతన్య వేదిక డిమాండ్



మెళియాపుట్టి, శివ సూర్య, జులై 28: మెళియాపుట్టి మండలం ఇల్లయిపురం గ్రామంలో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ఆదివాసీ కుటుంబాల నివాస స్థలాలు, భూముల విషయంలో ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఆదివాసీ సేన, ఆదివాసీ (గిరిజన) చైతన్య వేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. గిరిజన గ్రామస్తుల హక్కులను కాపాడాలని, భూములపై నెలకొన్న వివాదాలను సమగ్రంగా విచారించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.1985--86 సంవత్సరాల్లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రభుత్వ హయాంలో ఇల్లాయిపురం గ్రామంలోని ఆదివాసీ కుటుంబాలకు కేటాయించిన కాలనీలలో ప్రజలు గత మూడు దశాబ్దాలకు పైగా నివాసం ఉంటున్నారని సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఇన్నేళ్లుగా గ్రామంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు ఇప్పుడు వారసుల మంటూ ముందుకు వచ్చి, గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.అదేవిధంగా ఇల్లాయిపురం ఆదివాసీ గ్రామం చుట్టుపక్కల ఉన్న గిరిజనుల భూముల్లో ఎంత భూమి యెన్ని తేజేశ్వరరావు, ఎంత భూమి యెన్ని లక్ష్మీనారాయణ అనే గిరిజనేతర వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది? ఆ భూములు ఏ విధంగా వారి చేతుల్లోకి వచ్చాయి.? వాటికి సంబంధించిన పాత రెవెన్యూ రికార్డులు, పట్టాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, భూ బదలాయింపు వివరాలు ఏమిటి.? అనే అంశాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాలని ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఎన్నడూ మా భూముల వైపు కన్నెత్తి చూడని, ఇంతకాలం మా గ్రామానికి రాని వ్యక్తులు, ఇప్పుడు అకస్మాత్తుగా తమకు భూములపై హక్కులు ఉన్నాయని చెబుతూ గ్రామంలోకి వచ్చి ఆదివాసీ గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. మూడు దశాబ్దాలకు పైగా ప్రశాంతంగా నివసిస్తున్న మా హక్కులను ప్రశ్నిస్తూ, మా నివాస స్థలాల్లో కి జేసీబీల తో ప్రవేశించే ప్రయత్నాలు చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అసలు ఈ భూములపై వారికి హక్కులు ఎలా వచ్చాయి? ఏ ఆధారాలతో వారు హక్కులు కోరుతున్నారు? అనే విషయాలను ప్రభుత్వం సమగ్రంగా విచారించి వాస్తవాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. గిరిజన గ్రామస్తుల నివాస స్థలాల్లో కి ఎవరూ చట్టవిరుద్ధంగా ప్రవేశించకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, గ్రామంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని కోరారు."మా నివాస స్థలాలు, మా హక్కులను కాపాడుకోవడం కోసం మేము చట్టబద్ధమైన, ప్రజాస్వామ్య మార్గాల్లో పోరాడుతాం. మా నివాస స్థలాల్లోకి ఎవరైనా అక్రమంగా ప్రవేశించి గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తే, దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. గ్రామస్తులకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తాం"లి అని ఆదివాసీ సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామస్తుల సమస్యను పరిష్కరించకపోతే, బాధిత గ్రామస్తులకు అండగా న్యాయస్థానాలను ఆశ్రయించడంతో పాటు, అన్ని ఆదివాసీ సంఘాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని, ఆదివాసీ సేన మరియు ఆదివాసీ (గిరిజన) చైతన్య వేదిక హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఇల్లాయిపురం గ్రామాన్ని ఆదివాసీ (గిరిజన) చైతన్య వేదిక సహాయ కార్యదర్శి పరశురాంపురం కళ్యాణ్ సందర్శించి గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను, ఆందోళనలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బి సతీష్, ఎస్ హేమంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ లు ప్రజలకు మంచి సేవలు అందించాలి

## ప్రజలకు రుచికరమైన,శుభ్రమైన ఆహారాన్ని అందించాలి

రిజిస్ట్రేషన్ శాఖ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి




కర్నూలు,శివసూర్య,జూలై 28 :జిల్లాలోని అన్న క్యాంటీన్ లు మరియు రిజిస్ట్రేషన్ శాఖ ప్రజల కు ఉత్తమ మైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి సమీక్ష సమావేశంలో ఆదేశించారు. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ముందుగా అన్న క్యాంటీన్ పనితీరు , ఆహారం అందించే విషయాలపై అధికారులతో సమీక్షించార. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలో మున్సిపాలిటీలు మరియు ఆలూరు , ఆస్పరి , పత్తికొండ మండల కేంద్రాలలో పనిచేస్తున్న అన్న క్యాంటీన్



లు నిర్దేశించిన సమయాలకు తెరచి ప్రజలకు శుభ్రమైన ,రుచికరమైన ఆహారాన్ని అందించాలని మంచి త్రాగునీరు ఏర్పాటు చేయాలని వాటిని ప్రతిరోజు పర్యవేక్షించాలని మునిసిపల్ కమిషనర్లు మరియు ఎంపీడీవోలను ఆదేశించారు. ఆగస్టు మాసం నుండి కర్నూలుకు దగ్గర గా ఉన్న నన్నూరు టోల్ ప్లాజా దగ్గర ఉన్న సెంట్రల్ కిచెన్ నుండి జిల్లాలోని ఆలూరు , ఆస్పరి, పత్తికొండ మండల కేంద్రాలకు కూడా ఆహారాన్ని సరఫరా చేయాలని , అనంతపురం జిల్లా కేంద్రం నుండి సరఫరాను ఆపేయాలని నిర్వాహకులు పరమేష్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజు సమయానికి అల్పాహారం, భోజనం ప్రజలకు అందించాలని , అన్నం మెత్తగా , కూరలు రుచిగా బాగుండాలని , ప్రజలకు కడుపు నిండా భుజించే విధంగా అన్నం కూరలు వడ్డించాలని ఆదేశించారు. సంబంధించిన అధికారులు అందరూ పర్యవేక్షిస్తూ పరిశుభ్రంగా ఉండే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్యాంటీన్లలో పనిచేసే సిబ్బందికి సమయానికి వారి వేతనాలు అందించి వారు చిత్తశుద్ధితో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల చే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయించి ఫీడ్బ్యాక్ ను నమోదు చేయించే చర్యలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి జెడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి , డిపిఓ భాస్కర్ , మున్సిపల్ కమిషనర్ లు కర్నూలు చల్లా ఓబులేసు , ఎమ్మిగనూరు గంగిరెడ్డి , గూడూరు రమేష్ బాబు , ఆదోని ఇంచార్జ్ నాసిర్ హుస్సేన్ , ఓర్వకల్ , ఆస్పరి , ఆలూరు పత్తికొండ ఎంపీడీవోలు పాల్గొన్నారు. అటు పిమ్మట జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ కు చెందిన రిజిస్ట్రార్ బజారి , సబ్ రిజిస్ట్రార్ మరియు సిబ్బంది తో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సమీక్ష నిర్వహించి ప్రజలకు సమయానికి రిజిస్ట్రేషన్ లు జరిగేలాగా చర్యలు తీసుకోవాలని , కార్యాలయంలో ప్రజలు కూర్చోడానికి సౌకర్యాలు , మంచి వాతావరణం కల్పించి మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా ప్రజలకు సహకరించాలని ఆదేశించారు. ప్రజల నుండి మంచి స్పందన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## "చేతులు కాలాక ఆకులు పట్టుకొన్నట్టుగా" కాకుండా....




న్యూస్ బ్యూరో,శివసూర్య, జులై 28:మన పొరుగు రాష్ట్రం కర్ణాటక, యువతలో హెచ్ఐవీ బాధితులు పెరుగుతుండటాన్ని గుర్తించి ఆ రాష్ట్రీయంగాప్రభుత్వ కళాశాల విద్యార్థులకు హెచ్ ఐవీ పరీక్షలను తప్పని సరి చేసే దిశలో ప్రయాణిశీచడం అభినంద నీ య ం ! ఇ ం డి య ా లో నే కాదు.ప్రపంచంలో ఏ దేశంలో కూడా హెచ్ఐవీ కు పూర్తిస్థాయిగా ఇప్పటి వరకు మందులు లేవు. మన దేశంలో ప్రతి రాష్ట్రంలో కూడా లక్షల్లో ఈ వైరస్ బారిన పడిన వారున్నారు కాబట్టి మరింత ప్రభలకుండా ఎప్పటి కప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలి.ముఖ్యంగా 18 ఏళ్ళ నుంచి, 35 ఏళ్ళ మధ్య వయసున్న యువత వైరస్ అత్యంత వేగంగా వ్యాప్తి చెందటాన్ని నివేదికలు పేర్కొంటున్నాయిఈ మధ్యకాలంలో!!కొన్ని యేళ్లనుండి కరోనాను అరికట్టడంలో అప్రమత్తయిన రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఐవీ పరీక్షలు, అరికట్టడం, కౌన్సలింగ్ వంటి విషయంలో ......."చేతులు కాలాక ఆకులు పట్టుకొన్నట్టుగా" కాకుండా ఆరోగ్యశాఖను అప్రమత్తం చేయటం అత్యంత అవసరశీ!!!అని సామాజిక శాస్త్రవేత, కవి, రచయిత, డా. మేడపాటి ఇమ్మానుయేల్ తెలిపారు.

## అనారోగ్యంతో చికిత్స పొంది విశ్రాంతిలో

## రిటైర్డ్ టీచర్ చేనేత మునెప్ప గారిని

## పరామర్శించిన బుట్టా శివ నీలకంఠ గారు



గోనెగండ్ల,శివసూర్య,జూలై 26: గోనెగండ్ల మండల కేంద్రంలోని వివర్స్ కాలనీలో నివాసముంటున్న రిటైర్డ్ టీచర్, చేనేత రంగ పెద్దలు చేనేత మునెప్ప అనారోగ్యంతో చికిత్స పొంది స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ వారి నివాసానికి వెళ్లి ఆప్యాయంగా పరామర్శించారు.ఈ సందర్భంగా చేనేత మునెప్ప ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న బుట్టా శివ నీలకంఠ , ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని యథావిధిగా ప్రజల మధ్య ఉండాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని, వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచిస్తూ, అవసరమైన ప్రతి సందర్భంలో తాము అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ, విద్యా రంగంలో ఉపాధ్యాయుడిగా, చేనేత వర్గానికి చెందిన పెద్దగా చేనేత మునెప్ప అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని, అలాంటి సేవామూర్తులు అనారోగ్యానికి గురైనప్పుడు వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం, అవసరమైన సమయంలో వారికి భరోసా కల్పించడం బుట్టా ఫౌండేషన్ ఎల్లప్పుడూ పాటిస్తున్న మానవతా దృక్పథమని ఆయన తెలిపారు. సమాజానికి సేవలందించిన పెద్దలను గౌరవించడం భారతీయ సంస్కృతికి ప్రతీక అని, వారి ఆశీర్వాదాలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి , నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్ , బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి , సాంస్కృతిక విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాశి రెడ్డి , నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహ్మద్ , చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్ , బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వాల్మీకి దొరబాబు నాయుడు , నాయకులు లింగందిన్నె రామ్ మోహన్ రెడ్డి , ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి , గుత్తా అమిత్ రెడ్డి కి ర్యాలీ నగరంలో ఘన స్వాగతం




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . .అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం, ర్యాలీ నగరంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి మరియు గుత్తా అమిత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు శ్రీను యాదవ్ నాగనబోయిన, కరుణాకర్ వంగూరు, శేఖర్ నల్లబోతుల, రవీందర్ గడ్డంపల్లి తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా స్వాగతించారు.తెలంగాణ అభివృద్ధి, ప్రవాస భారతీయుల పాత్ర, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతికి ప్రవాసుల సహకారం వంటి పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అతిథులు అభినందిస్తూ, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయిలు , అసోసియేషన్ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాజేడు అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించిన - ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.

వాజేడు, ములుగు జిల్లా వాజేడు మండల స్థాయి సమీక్షా సమావేశంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, మిషన్ భగీరథ, అంగన్వాడీ, వ్యవసాయం, అటవీ శాఖ, గ్రామపంచాయతీ అభివృద్ధి, ఆసుపత్రులలో వైద్యం, పశు వుల వైద్యం, ఇంకుడు గుంతలు, రోడ్లు తదితర అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. త్వరలో కొత్తగా నూతనంగా పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాము అని అన్నారు.మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించేలా పనులు వేగవంతం చేయాలి అని ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జలసిరి పథకంలో భాగంగా ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించుకోవాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు.అందరూ అధికారులు అన్నదమ్ముల లాగా సమన్వయంతో పని చేయాలి. ప్రజలకు సేవ చేయడమే మన లక్ష్యం అని ఎమ్మెల్యే అధికారులకు పిలుపునిచ్చారు. గ్రామాలలో విలేజ్ ప్రొఫైల్ ను పంచాయతీ కార్యదర్శులు వెంటనే తయారు చేసి ఎంపీడీఓ కు అందజేయాలని ఆదేశించారు.ఈ మండల స్థాయి సమీక్షా సమావేశంలో డిఆర్డిఏ పీడీ ,డిసిఓ రామ్ మోహన్ రావు , మండల స్థాయి అధికారులు, ఎంపీడీఓ కొండా కృపాకర్ , ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండా 33/11 కేవీ సబ్‌స్టేషన్ వివాదం ముదురింది

స్థలదాతకు న్యాయం చేయాలని గ్రామస్తుల డిమాండ్ -- విద్యుత్ అంతరాయాలతో ఐదు గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : జూలై 28 : మండలంలోని భాగ్యనగర్ తండాలో ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన స్థల వివాదం రోజురోజుకూ ముదురుతోంది. సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం భూమి ఇచ్చిన స్థలదాతకు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఈ వివాదాన్ని వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు.సబ్‌స్టేషన్‌కు సంబంధించిన వివాదం కారణంగా పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో భాగ్యనగర్ తండాతో పాటు పోలంపల్లి, ఉసిరికాయలపల్లి, గుట్టకింద గుంపు, అప్పాయిగూడెం తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో వ్యవసాయ పనులు స్తంభించడంతో పాటు తాగునీటి సరఫరా, విద్యార్థుల చదువులు, చిన్న వ్యాపారాలు కూడా తీవ్రంగా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.ఈ సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా స్థలదాతకు న్యాయం చేస్తూనే సబ్‌స్టేషన్‌కు సంబంధించిన వివాదాన్ని శాశ్వతంగా పరిష్కరించాలని విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### గ్రామస్తుల ప్రధాన డిమాండ్లు :-

సబ్‌స్టేషన్ స్థల వివాదానికి శాశ్వత పరిష్కారం.స్థలదాతకు తక్షణ న్యాయం చేయాలి.విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి.విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలి.సమస్యను వెంటనే పరిష్కరించకపోతే తమ ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## పాత బకాయిల పేరుతో ఖాతాలను 'హోల్డ్'లో పెట్టడం అన్యాయం -- సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ

రైతులు, వితంతువులు, వికలాంగులు, కూలీలు, పింఛన్‌దారులు తీవ్ర ఇబ్బందులు

హోల్డ్ ఖాతాలను వెంటనే రీ-ఓపెన్ చేయాలని భూక్య శివ నాయక్ డిమాండ్

సమస్య పరిష్కారం కాకపోతే బ్యాంక్ ముట్టడి, రాష్ట్రవ్యాప్త ఆందోళన హెచ్చరిక



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి )జూలై 28 : కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు పాత రుణ బకాయిల పేరుతో ఖాతాదారుల బ్యాంకు ఖాతాలను 'హోల్డ్'లో పెట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ వైరా ఇన్‌చార్జి భూక్య శివ నాయక్ ఆరోపించారు. ఈ సమస్యపై ఉమ్మడి మాదారం గ్రామపంచాయతీ రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులు, వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య పింఛన్‌దారులు, 100 రోజుల ఉపాధి హామీ కూలీలు, డ్వాక్రా సంఘాల సభ్యులు, సీఎం సహాయ నిధి లబ్ధిదారులు, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు తదితరుల ఖాతాలను పాత అప్పుల పేరుతో నిలిపివేయడం వల్ల ప్రభుత్వం జమ చేస్తున్న సంక్షేమ నిధులు సకాలంలో అందడం లేదని ఆయన అన్నారు. దీంతో ప్రజలు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.రైతులకు ప్రభుత్వం అందించే రైతు భరోసా వంటి ఆర్థిక సహాయం కూడా ఖాతాలపై హోల్డ్ కారణంగా అందకుండా పోతోందని, దీంతో రైతులు వ్యవసాయ పనుల కోసం బయట అధిక వడ్డీకి అప్పులు తీసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు దళారులు "మీ పాత బకాయిని మేమే చెల్లిస్తాం" అంటూ లక్ష రూపాయలకు రూ.5 వేల వరకు కమిషన్ వసూలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, తహసీల్దార్‌తో పాటు బ్యాంకుల ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని హోల్డ్‌లో ఉన్న ఖాతాలను రీ-ఓపెన్ చేసి ప్రజలకు న్యాయం చేయాలని శివ నాయక్ డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతులు, కూలీలు, ప్రజలను సమీకరించి బ్యాంక్ ముట్టడి కార్యక్రమంతో పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు, 100 రోజుల ఉపాధి హామీ కూలీలు, డ్వాక్రా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్



ఖమ్మం/రఘునాధపాలెం: రఘునాధపాలెం రైతు వేదికలో నిర్వహించిన "రైతు నేస్తం" 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ టి.ఎస్. దివాకర్, ఐఏఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ రైతులతో ఆత్మీయంగా ముచ్చటించి, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మరియు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరం ఉండే వరి, మిరప వంటి పంటల సాగును సాధ్యమైనంత వరకు నివారించాలని, తక్కువ నీటి అవసరం ఉండే అపరాలు, కూరగాయలు, చిరుధాన్యాలు మరియు ఇతర స్వల్పకాలిక పంటలను సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా పెట్టుబడి తగ్గి, ఆదాయాన్ని స్థిరంగా పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ కొంగర వెంకటేశ్వరరావు, ఏడీఏ (ఎఫ్‌టీసీ) శ్రీ ఎం. సతీష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీ కర్నాటి ఉమామహేశ్వర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డి ఆశయాలు ప్రతి రాజకీయ నాయకుడికి ఆదర్శం

మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా

ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, జూలై 28:ఉత్తమ పార్లమెంటేరియన్, కేంద్ర మాజీ మంత్రి, పాలమూరు మట్టిబిడ్డ, దివంగత నేత సూదిని జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాద్‌లోని స్ఫూర్తి స్థల్ వద్ద ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. సమకాలీన రాజకీయాల్లో నిష్కళంక నాయకుడిగా, పదవులకే వన్నెతెచ్చిన ఆదర్శప్రాయుడిగా జైపాల్ రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. అనర్గళమైన వాక్చాతుర్యంతో పార్లమెంటులో తనదైన ముద్ర వేసిన గొప్ప ఉపన్యాసకుడిగా, నిజాయితీ, నిరాడంబరతతో ప్రజాసేవకు అంకితమైన ప్రజా నాయకుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు.పల్లె నుంచి ఢిల్లీ వరకు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించి కల్వకుర్తి ప్రాంతానికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడు జైపాల్ రెడ్డి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, పార్లమెంటరీ సంప్రదాయాలు, నైతిక రాజకీయాల పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. జైపాల్ రెడ్డి ఆశయాలు, ఆలోచనలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.గీతమ్మను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే అనంతరం ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి గీతను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు సంబంధించిన పలు సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.జైపాల్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## జైపాల్ రెడ్డి రాజకీయ విలువలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

7వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆమనగల్లు కాంగ్రెస్ నాయకులు



లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 28:దేశ రాజకీయాల్లో నైతిక విలువలకు కట్టుబడి, ప్రజాస్వామ్య పరిరక్షణకు విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి, దివంగత సూదిని జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.జైపాల్ రెడ్డి 7వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగంతో కలిసి జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి జాతీయ రాజకీయాల్లో అత్యున్నత స్థాయికి ఎదిగిన జైపాల్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో విలువలు, సిద్ధాంతాలకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. పార్లమెంటులో తన అనర్గళ ప్రసంగాలతో ప్రజా సమస్యలను బలంగా వినిపించడంతో పాటు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు.పదవులు వచ్చినా, రాజకీయ పరిస్థితులు మారినా తన సిద్ధాంతాలను విడిచిపెట్టకుండా ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా జైపాల్ రెడ్డి నిలిచారని కొనియాడారు. ఆయన రాజకీయ జీవితం నేటి తరానికి ఒక మార్గదర్శకమని, ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలు, ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.జైపాల్ రెడ్డి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వస్పుల మానయ్య, సీనియర్ నాయకులు ధనుంజయ, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, నాయకులు అప్పం శ్రీను, కొండల్ రెడ్డి, నిట్ట నారాయణ, వెంకట్ రెడ్డి, విజయ్ నాయక్, కాలే మల్లయ్య, గోల్డ్ రామ్, సేవాదళ్ దశరథం, గాజుల శ్రీను, పర్వతాలు, పూసల వెంకటయ్య, అండేకర్ రాజు, గాజుల సురేష్, అబ్దుల్ అలీమ్, కండె సాయి, అబ్దుల్ కరీం, కొప్పు రాఘవేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం కే.రతంగ్ పాండురెడ్డి




నారాయణపేట జూలై 28:ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం అని ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ లో పాల్గొని ఓటును సురక్షితం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి అన్నారు.ఎస్ ఐ ఆర్ మండల ప్రవాస యోజన లో బాగంగా బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కె రతంగ్ పాండ్ రెడి నారాయణపేట మండలంలోని కొల్లంపల్లి గ్రామంలో సోమవారం రాత్రి అక్కడే బసచేసి ఎస్ ఐ ఆర్ నుపరిశీలించారు.మంగళవారం ఉదయం జాజాపూ ర్, బైరాంకొండ గ్రామాల్లో పర్యటించి బూత్ ల వారిగా ఎస్ ఐ ఆర్ ను అడిగి తెలుసుకున్నారు. పలు బూత్ లలో వందశా తం పూర్తి కావడంతో బి ఎల్ ఓ లను అభినందించి సన్మానించారు.మిగిలిన వారితో త్వరగా గడువు లోపు పూర్తి చేయించాలని అందుకు బిజెపి బి ఎల్ ఓ లు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జ్యోతి సాయిబన్న , సీనియర్ నాయకులు వెంకట్ రాము లు,చంద్రశేఖర్,మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షు డు రామకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, నాయ కులు విఠల్ రావు ,గోవిం దు, శ్రీనివాసులు,రాము, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

## జల సిరి కార్యక్రమంపై అవగాహన కల్పించిన సర్పంచ్ శ్రీనివాస్




నారాయణపేట జూలై 28: నారాయణపేట్ జిల్లా దామర్‌గిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామ సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్ పాల్గొనీ గ్రామస్థులకు జలసిరిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జల సిరి కార్యక్రమంలో భాగంగా వి బి జి రాంజీ పథకం కింద గ్రామంలో ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, బోర్ రీఛార్జ్ గుంతల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి ఇంకించి నీటి నిల్వలను పెంచడం, భూగర్భ జలమట్టాన్ని మెరుగుపరచడం ఈ కార్య క్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రతి గ్రామస్థ డు ఈ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకుని నీటి సంరక్షణలోభాగస్వాములు కావాలని సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజప్ప, వార్డు సభ్యులు ఉదయ్ కుమార్, అంజప్ప, శివకుమార్, పంచాయతీ కార్యదర్శి బిందు రాణి, నాయకులు ఆచరప్ప, ప్రవీణ్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## హక్కుల సాధన కోసం ఉద్యమిస్తాం,పోరాటాలు మా పంథా

కాజీపేట రైల్వే డివిజన్ సాధించే వరకు పోరాడుతాం

మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్.

హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై2:బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన ఢిల్లీలో జంతర్‌మంతర్ ధర్నా కోసం తరలి వెళ్తున్న బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు ఆయన మంగళవారం ఉదయం కాజీపేట స్టేషన్ వెళ్లి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... పోరాటాలు మా పంథా అని, హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన విధంగా తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధనకు ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి పార్టీగా మేము ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు పని చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల 40 ఏండ్ల కోచ్ ఫ్యాక్టరీ కలను సాకరం చేసేందుకు పోరాడామని గుర్తు చేశారు. సాధించిన కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని, కాజీపేట రైల్వే డివిజన్ సాధన, భూమి ఇచ్చిన భూ బాధితులకు ఉద్యోగ అవకాశాలు, లోకో పైలెట్లు, రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం వరంగల్ పశ్చిమ నియోజవర్గ పార్టీ శ్రేణులతో కలిసి ఈ నెల 30న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుత ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సంకు నర్సింగరావు, బొంగు అశోక్ యాదవ్, జోరిక రమేష్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, ఐనవోలు సర్పంచ్ రఘువంశీ, నాయకులు పులి రజినీకాంత్, పులి విక్రమ్, దువ్వ కనకరాజు, కోండ్ర శంకర్, గబ్బెట శ్రీనివాస్, సుంచు అశోక్, సుధాకర్, అఫ్జల్, పున్నం చందర్ , బరిగెల వినయ్, కిట్టు, నయీం జుబేర్, లడ్డు, గణేష్, రాబర్ట్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలదేవునిపల్లి కి బి ఎస్ ఎస్ ఎల్ టవర్ మంజూరు



నారాయణపేట జూలై 28:నారాయణపేట మండలం తిరుమలదేవునిపల్లి గ్రామానికి బి ఎస్ ఎన్ ఎల్ టవర్ ను భారత్ సంచార నిగం మంజూరు చేస్తూ ఉత్తర్వు విడుదల చేసిం ది.అలాగే త్వరలోనే టవర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీ లించి ఒప్పందం కుదుర్చు కోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ టవర్ మంజూరు కావ డంతో ఈ ప్రాంత ప్రజలకు సెల్ ఫోన్ సిగ్నల్ అందుబాటులోకి వచ్చి ఇబ్బందులు తొలగు తాయని ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఎంపీ డి కె అరుణమ్మ చొరవతో బిజెపి రాష్ట్ర నాయకుడు పగుడాకుల శ్రీనివాసులు కృషితో బిఎస్ఎన్ఎల్ టవర్ మంజూరైనందున వాటికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## ఒక్కరు ఓటును సురక్షితం చేసుకోవాలి పగుడాకుల శ్రీనివా సులు



నారాయణపేట జూలై 27:ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా సంపర్క్ అభియాన్ లో బిజెపి రాష్ట్ర నాయకులు పగుడాకుల శ్రీనివాసులు 24 గంటల పాటు కోయిల్ కొండ మండలంలో పర్యటించారు.ఈ సందర్భంగా వింజమూరు గ్రామంలో ఓ నిరుపేద బిజెపి కార్యకర్త ఇంట్లో ఆత్మీయంగా భోజనం చేసి, అదే ఇంట్లో బస చేశారు. అనంతరం కార్యక ర్తలతో సమావేశమై సర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రాము ఖ్యత, ప్రతి అర్హుడైన ఓట రు పేరును జాబితాలో నమోదు చేయించడం, తప్పులను సరిదిద్దడం, ప్రతి బూత్‌లో పార్టీ కార్య కర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన విధానం గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.

## కర్ణాటక మాజీ మంత్రితో మంత్రి వాకిటి శ్రీహరి భేటీ



నారాయణపేటజూలై 28:తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి బోసురాజుతో రాయచూరు లో మంగళవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యా రు. ఈ సందర్భంగా తెలం గాణ.,కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల అభివృ ద్ధికి కీలకమైన కొల్చూరు -- కుర్తికొండ బ్రిడ్జ్ కమ్ బ్యారే జీల నిర్మాణంపై విస్తృతం గా చర్చించారు.కృష్ణా నది పై ప్రతిపాదిత బ్రిడ్జ్ కమ్ బ్యారేజీల నిర్మాణం ద్వారా రెండు రాష్ట్రాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరు గుపడటంతో పాటు సాగు, తాగునీటి అవసరాలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుల అమలుకు పరస్ప ర సహకారంతో ముందుకు సాగాలని ఇరువురు నేతలు ఆకాంక్షించారు. సాధ్యమై నంత తొందరగా ఈ ప్రాజెక్ట్ ను ముందుకు తీసుకెళ్లాల ని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు.

## ఆమనగల్లు మున్సిపాలిటీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

సుమారు 100 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఆమనగల్లు, జూలై 28: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ పత్య నాయక్ కోరారు. మున్సిపాలిటీలో పలు ప్రాంతాల్లో పాత విద్యుత్ స్తంభాల స్థానంలో సుమారు 100 కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గౌరవ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నవించారు.ఎమ్మెల్యే సూచనల మేరకు మంగళవారం కందుకూర్ లో విద్యుత్ శాఖ డీఈ గోపాలకృష్ణను మున్సిపల్ ఛైర్మన్ పత్య నాయక్ కలిసి ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ సమస్యలపై వివరంగా చర్చించారు. ముఖ్యంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలని డీఈ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డీఈ గోపాలకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ ఛైర్మన్ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పూసల సత్యం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి మరింత కృషి చేయాలి

రాష్ట్ర సమన్వయ కమిటీ ఛైర్మన్ కానుగుల దశరథంకు ఘన సన్మానం



ఆమనగల్లు, జూలై 28: తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం సమన్వయ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన కానుగుల దశరథంను ఆమనగల్లు నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దశరథంను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సంక్షేమం, హక్కులు, ఐక్యత కోసం కానుగుల దశరథం నాయకత్వంలో మరింత సమర్థవంతంగా కృషి జరుగుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.సమన్వయ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కానుగుల దశరథం సంఘ అభివృద్ధికి సమర్థవంతమైన నాయకత్వం అందించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మండల అధ్యక్షుడు కానుగుల గణేష్, పట్టణ అధ్యక్షుడు దేవరకొండ రమేష్, గౌరవ అధ్యక్షుడు పెరికేటి యాదయ్య, జంపుల యాదగిరి, దేవరకొండ నాగేష్, పెరికేటి కోటయ్య, బాలు, రామచంద్రయ్య, వెంకటేష్, శేఖర్, దీపు, లక్ష్మణ్, శివ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి..

---- రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..



వనపర్తి ప్రతినిధి జులై 28 : ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఉద్యాన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్‌తో పాటు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్చువల్‌గా ప్రారంభించి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం శాఖాపూర్ (వై) గ్రామ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఉద్యాన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అధిక ఆదాయం సాధించాలంటే ఉద్యాన పంటల సాగు లాభదాయకమని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సమతుల్య ఎరువుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం కరవు పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి జలాశయాలు నిండితేనే సాగునీరు విడుదల చేసే అవకాశం ఉంటుందని, ప్రస్తుతం సాగునీటి లభ్యతపై రైతులు ఆశలు పెట్టుకోకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.కందులు, మినుములు, వేరుశెనగ వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా వనపర్తి వేరుశెనగకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారుల సూచనలు తీసుకుంటూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులకు మినుముల విత్తనాలను పంపిణీ చేశారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన రైతులు, వ్యవసాయ శాఖ అధికారులకు ప్రశంసా పురస్కారాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు, ఉద్యాన శాఖ అధికారి విజయభాస్కర్, గ్రామ సర్పంచి నికిత, తహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి.



**తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వనపర్తి జిల్లా అధ్యక్షులు డా క్టర్ ఎంఎ లతీఫ్,**

వనపర్తి జులై 28:తెలంగాణ ఉద్యమ కారులకు తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వనపర్తి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎంఎ లతీఫ్ కోరారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తెలంగాణ ఉద్యమకారు లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేకే కమిటీ వేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కమిటీ పేరుతో కాలయాపన కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా, మండల,ప్రతి గ్రామంలో తెలంగాణ కోసం ఉద్యమం చేసిన నిజమైన ఉద్యమకారులకు గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఉద్యమకారుల న్యాయపరమైన హక్కులను నెరవేర్చాలని. ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలంతో పాటు 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని, ఉద్యమంలో పాల్గొని కేసులు అయిన వారితో పాటు ఎఫ్,ఐ,ఆర్, బైండోవర్ లేని ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఉద్యమకారుని కేకే కమిటీ వారి ప్రతినిధులతో రాష్ట్ర వ్యాప్తంగా వారిని గుర్తించి న్యాయం చేయాలన్నారు. అమరులైన కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు .

## ఎల్ నీనో ప్రభావం నేపథ్యంలో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి: కలెక్టర్ కె. హైమావతి




సిద్దిపేట, జూలై 28: ఎల్ నీనో ప్రభావంతో ఆగస్టు చివరి వారం నుంచి సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు బదులుగా నీటి అవసరం తక్కువగా ఉండే ఆరుతడి పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. హైదరాబాద్ నుంచి నిర్వహించిన రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పంట మార్పిడి, ఎల్ నీనో ప్రభావం, వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, ఆయిల్ పామ్ సాగుపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండలం నర్మేట రైతు వేదిక



నుంచి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వరి సాగును తగ్గించి కందులు, పప్పుధాన్యాలు, రాగులు, సజ్జలు, కొర్రలు, ఇతర మిల్లెట్లు వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఒక ఎకరం వరికి అవసరమైన నీటితో ఐదు ఎకరాల ఆరుతడి పంటలు సాగు చేయవచ్చని తెలిపారు.నర్మేటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులో ఉన్నందున రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేపట్టి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని, అంతర పంటలను కూడా సాగు చేసుకోవచ్చని సూచించారు.వర్షపు నీటిని సంరక్షించేందుకు వీబీ-జీరామ్ పథకం కింద ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, రూఫ్ వాటర్ రీచార్జ్, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలను ఏర్పాటు చేసి ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు సమిష్టిగా పనిచేసి వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఏఓ మల్లయ్య, నంగునూరు ఏఎంసీ చైర్మన్ యాదగిరి, సర్పంచ్ స్వాతి, పీఏసీఎస్ చైర్మన్ కోలా రమేష్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అలుగుబెల్లి వెంకట్ రెడ్డి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. నల్గొండ పట్టణంలోని శాంతి నగర్‌కు చెందిన మాజీ సర్పంచ్ అలుగుబెల్లి వెంకట్ రెడ్డి మృతి పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మాజీ కౌన్సిలర్ అలుగుబెల్లి వనజాత కి , వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, దివంగత వెంకట్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## స్వర్గీయ జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్బంగా నివాళులు అర్పించిన మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.పి.వి నరసింహారావు మార్గ్(నెక్లెస్ రోడ్) లో మాజీ కేంద్ర మంత్రి,ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత దివంగత జైపాల్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా వారి "స్ఫూర్తి స్థల్" వద్ద ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. దివంగత జైపాల్ రెడ్డి గారి కుటుంబ సభ్యులను పలకరించి,వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ జై పాల్ రెడ్డి సేవలను మంత్రి గుర్తు చేసుకున్నారు.మంత్రితో పాటు నివాళులు అర్పించిన వారిలో సీనియర్ నేత,ప్రభుత్వ సలహాదారు వి.హనుమంత రావు,నేతి విద్యాసాగర్ రావు,జూలకంటి రంగారెడ్డి పలువురు నాయకులు ఉన్నారు.జైపాల్ రెడ్డి స్ఫూర్తి స్థల్ వద్ద సమావేశంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజకీయాల్లో మేధస్సుకు, విలువలకు, నిబద్ధతకు ప్రతిరూపంగా నిలిచిన మహానేత సూదిని జైపాల్‌రెడ్డి గారి 7వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా ఘన నివాళులు అర్పిస్తున్నాను.పదవులకు విలువను తీసుకొచ్చిన నిజాయితీ గల అరుదైన ప్రజానాయకుడు జైపాల్‌రెడ్డి .చిన్న వయసులోనే పోలియో బారిన పడినప్పటికీ అసామాన్య ఆత్మస్థైర్యం, మేధస్సు, వాక్‌చాతుర్యంతో దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్యేగా,



ఎంపీగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ఎన్నో శిఖరాలను అధిరోహించింది. మహబూబ్‌నగర్, మిర్యాలగూడ, చేవెళ్ల నియోజకవర్గాల నుంచి లోక్‌సభకు ఎన్నికై ప్రజల గొంతుకగా నిలిచారు. కేంద్ర సమాచార ప్రసార, పెట్రోలియం, పట్టణాభివృద్ధి శాఖల మంత్రిగా విశిష్ట సేవలందించారు. 1998లో దక్షిణ భారతదేశం నుంచి తొలి లిఅత్యుత్తమ పార్లమెంటేరియన్ పురస్కారాన్ని అందుకోవడం ఆయన ప్రతిభకు నిదర్శనం.అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిష్పక్షపాత వైఖరి, విషయ పరిజ్ఞానం, విలువలతో అందరి గౌరవాన్ని సంపాదించుకున్నారు.రాజకీయాల్లో ప్రత్యర్థులు ఉండొచ్చు కానీ శత్రువులు ఉండకూడదని తన ఆచరణతో నిరూపించిన నాయకుడు ఆయన. అందుకే ఆయనను పలువురు "అపర చాణక్యుడు"గా అభివర్ణించారు.ఎమర్జెన్సీ సమయంలో సిద్ధాంతాల కోసం తన రాజకీయ భవిష్యత్తును సైతం పణంగా పెట్టిన ధైర్యవంతుడు జైపాల్‌రెడ్డి . పదవుల కోసం కాదు, విలువల కోసం రాజకీయాలు చేయాలనే సందేశాన్ని తన జీవితంతో చాటిచెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను దేశ రాజకీయాల్లో బలంగా వినిపించడంలోనూ, రాష్ట్ర సాధనకు తన అనుభవం, రాజకీయ చాతుర్యంతో సహకరించడంలోనూ ఆయన పాత్ర చిరస్మరణీయం.కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉండగా నల్లగొండ,నిజామాబాద్,మహబూబ్ నగర్ లాంటి పట్టణాల అభివృద్ధికి చేసిన కృషి,అందించిన సహకారం ఆయన దూరదృష్టికి నిదర్శనం. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన అభివృద్ధి అని ఆయన నమ్మారు.నేటి యువత జైపాల్‌రెడ్డి గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. అంగవైకల్యం విజయానికి అడ్డంకి కాదని, సంకల్పమే మన గమ్యాన్ని నిర్ణయిస్తుందని ఆయన జీవితం మనకు సందేశం ఇస్తోంది. ప్రజాసేవ పట్ల నిబద్ధత, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావం ఆయన నుంచి మనం నేర్చుకోవాల్సిన గొప్ప పాఠాలు.ఆ మహానేతకు మరోసారి నా ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయ సాధనకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నది.

## సి.డి.ఎం.ఎ శిక్షణా తరగతులకు హాజరైన ఇల్లందు మున్సిపల్ పాలక వర్గం




ఇల్లందు జూలై 28: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు సి.డి.ఎం.ఎ ఆద్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు హాజరైన ఇల్లందు పురపాలక బృందం కార్యక్రమంలో మున్సిపాలిటీలో తడి-పొడి చెత్త నిర్వహణ,ఇంటింటి చెత్త సేకరణ,పారిశుధ్య నిర్వహణ,పట్టణ ప్రణాళిక, డి.ఆర్.సి.సి లో



ఎరువుల తయారీ,మురుగునీరు నిల్వలేకుండ చేయడం, రహదారులు,కాలువల అభివృద్ధి వార్డుల వారీగా ఇంటి పన్ను,నీటి పన్ను,వ్యాపార పన్నుల సేకరణ తదితర అంశాల పై శిక్షణా నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి దొడ్డ కిరణ్ మిత్ర డానియల్,వైస్ చైర్మన్ శ్రీ పెండ్యాల రాజు వార్డ్ కౌన్సిలర్లు సైదుమియ,చిల్లా భారతి,రాధా కోరి,గోపగాని రాజు,రేఖ స్వరూప,గందే పద్మ,మెరుగు కార్తీక్,మొగిలి లక్ష్మి,రంప రమ్య,నిరుడు ఉపేంద్ర,సోని బాయి కోరి,ఉల్లింగా విజయలక్ష్మి,ఎం.డి.జాఫర్,నీలపు రమేష్,కొర్లపాటి కిరణ్,కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి,పర్రే స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం...

....7వ వర్ధంతి ఘన నివాళులు నాయకులు సిలివేరు అనిల్



జూలై 28 మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు సిలివేరు అనిల్ మాట్లాడుతూ 7వ వర్ధంతి సందర్భంగానా ఘన నివాళులు అర్పిస్తూఅనిల్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశేషంగా కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు సిలివేరు అనిల్ మరోసారి గుర్తు చేశారు...ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ, జైపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్‌లో తనదైన శైలిలో బలంగా గళం విప్పారని అన్నారు. అపారమైన రాజకీయ అనుభవం, విశ్లేషణా సామర్థ్యంతో దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన నిజమైన ప్రజానాయకుడని కొనియాడారు. రాజకీయ చతురుడిగా, ట్రబుల్ షూటర్‌గా పేరొందిన జైపాల్ రెడ్డి ఎలాంటి క్లిష్ట సమస్య వచ్చినా చాకచక్యంగా పరిష్కార మార్గాన్ని చూపే నాయకుడని పేర్కొన్నారు...తెలంగాణ ఆకాంక్షను జాతీయ స్థాయిలో బలంగా వినిపించడంలో, రాష్ట్ర ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పించడంలో. జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో కీలకమైందని సిలివేరు అనిల్ గుర్తు చేశారు. ఆయన ప్రజాసేవ, రాజకీయ విలువలు, నిబద్ధత నేటి తరానికి ఆదర్శమని అనిల్ అన్నారు.

## ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీకి జూలై 30న వాక్-ఇన్ ఇంటర్వ్యూ... ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్

ఖమ్మం, జూలై - 28: :ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మంలో ఔట్సోర్సింగ్ విధానంలో ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ కోసం జూలై 30న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మంలోని మెడికల్ సూపరింటెండెంట్ ఛాంబర్ లో వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిప్లొమా ఇన్ ఫార్మసీ (డి.ఫార్మసీ) లేదా బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ (బి.ఫార్మసీ) అర్హత కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన విద్యార్హతల సర్టిఫికెట్ లతో నిర్ణీత సమయంలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గురువులకు ఘన సన్మానం

1980--81 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఘనంగా నిర్వహణనాలుగు దశాబ్దాల తర్వాత కలిసిన సహపాఠులు



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1980--81 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సీ పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 22 మంది పూర్వ విద్యార్థులు (6 మంది విద్యార్థినులు, 16 మంది విద్యార్థులు) తమ జీవిత భాగస్వాములతో కలిసి పాల్గొని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. గురువులకు ఘన సన్మానం అప్పటి ఉపాధ్యాయులు గసిగంటి నారాయణ , వారి ధర్మపత్నితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. దామోదర్, గ్రామ ఉపసర్పంచ్ కోక్కు శ్రీనివాస్ సమక్షంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను మెమెంటోలు, సాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ గురువుని, ప్రధానోపాధ్యాయులను, ఉపసర్పంచ్‌ను శాలువాలు కప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి హాజరైన పూర్వ విద్యార్థులు హైదరాబాద్, మధిర, వైరా తదితర ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని చిన్ననాటి స్నేహాన్ని మరోసారి గుర్తుచేసుకున్నారు. పాఠశాల రోజులలోని మధురానుభూతులను పంచుకుంటూ అందరూ భావోద్వేగ క్షణాలను ఆస్వాదించారు. సమన్వయంతో విజయవంతమైన నిర్వహణ ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహబూబాబాద్‌లో సీనియర్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీ కేదాసు వాసుదేవ్ కన్వీనర్‌గా, శ్రీ బందేల కళింగరెడ్డి ఆర్గనైజర్‌గా, శ్రీ తుళ్లూరి దాసయ్య అడ్వైజర్‌గా, మహబూబాబాద్ జిల్లా లీగల్ సెల్ సీనియర్ అడ్వకేట్ శ్రీ దాసరి నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు. భావితరాలకు ఆదర్శం కావాలి ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీ కేదాసు వాసుదేవ్ మాట్లాడుతూ, పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు స్నేహబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, భావితరాలకు మంచి సంప్రదాయాన్ని అందిస్తాయని, నేటి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ముఖ్య అతిథి శ్రీ గసిగంటి నారాయణ గారు మాట్లాడుతూ, ఇటువంటి ఆత్మీయ సమ్మేళనాలు విలువలు, అనుబంధాలు, గురు-శిష్య సంబంధాల గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. మధుర జ్ఞాపకాలతో వీడ్కోలు సాయంత్రం కార్యక్రమం ముగింపు సందర్భంగా అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, మరలా త్వరలో కలుసుకుందామని మాట ఇచ్చుకుని తమ తమ స్వస్థలాలకు పయనమయ్యారు.ఇట్లుకేదాసు వాసుదేవ్‌ప్రోగ్రాం కన్వీనర్ పూర్వ విద్యార్థి

## దత్తాత్రేయ అభివృద్ధికి 50 లక్షల పనులకు మంత్రి శంకుస్థాపన



నారాయణపేట జూలై 28:నారాయణపేట జిల్లా మక్తల్ మండలం పసుపుల గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులకు మంగళవారం మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధి ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.పసుపుల దత్తాత్రేయ ఆలయం ఆధ్యాత్మిక విశిష్టతను మరింత పెంపొందించేలా చేపట్టనున్న అభివృద్ధి పనులు భక్తులకు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డి . ఆర్.ఓ.రాజేశ్వరి తహసీల్దార్ సతీష్, అధికారులు రషీద్, వెంకటేశ్ శెట్టి,పసుపుల గ్రామ సర్పంచ్ మహేశ్వరి, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, పార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా ఓటును సురక్షితం చేసుకోవాలి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కంచె శ్రీనివాస్



నారాయణపేట జూలై 28:ఎన్నికల సంఘం ఇచ్చిన గడువులోగా ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ లో పాల్గొని మీ ఓటును సురక్షితం చేసుకోవాలనీ నారాయణపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాసులు కోరారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రతి ఒక్కరికి ఓటు తొలిగి పోకుండా అందర్నీ చైతన్య పరచాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పట్టణ ప్రవాస్ యోజనలో భాగంగా రెండు రోజుల కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సోషల్ వినోద్ గారి నాయకత్వంలో జిల్లా ఉపాధ్యక్షులు కేంచె శ్రీనివాసులు,శక్తి కేంద్రాల ఇన్చార్జిలతో, బి ఎల్ ఏ 2తో సమావేశాలు నిర్వహించి సర్ ప్రక్రియలో అందరూ భాగస్వాములై ప్రభుత్వానికి బి ఎల్ ఓ లకు సహకరించాలని కోరారు. తరువాత కొన్ని బూత్ లను పర్యవేక్షించారు.. అక్కడున్న వారిని ఏరకంగా జరుగుతుందని విషయాలను తెలుసుకొని సమాచారం తీసుకోవడం జరిగింది . ఇందులో మీకు మా పార్టీ నాయకులు మిగతా రాజకీయ పార్టీ నాయకులు అందుబాటు లో ఉంటారని ఇది అందరి బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులైన మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి మిర్చి వెంకటయ్య రఘువీర్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి రమేష్ నందు నామాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల యూనిఫాంలో పంపిణీలో భాగంగా క్లాత్ వచ్చినచోట తక్షణమే యూనిఫామ్స్ కుట్టించి విద్యార్థులకు అందించాలి.

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి విద్యార్థుల యూనిఫాంల పంపిణీలో భాగంగా క్లాత్ వచ్చినచోట తక్షణమే యూనిఫార్మ్స్ కుట్టించి విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కేజీబీవీలు, ఎం జె పి, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్స్ విషయమై విద్యాశాఖ అధికారులు, ఏపీఎంలు, సంక్షేమ శాఖల ఆర్సివోలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లుగా జిల్లాలోని అన్ని కేజీబీవీలు, మైనార్టీ , ఎస్సీ ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, మహాత్మ జ్యోతిబాపూలే, అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ సాధ్యమైనంత త్వరగా యూనిఫామ్స్ ఇవ్వాలని, ఇది వరకే ప్రభుత్వం యూనిఫామ్స్ కు అవసరమైన క్లాత్ ను ఆయా పాఠశాలల వారీగా పంపించడం జరిగిందని, కొన్ని మండలాల్లో ఇప్పటికే పూర్తిస్థాయిలో క్లాత్ పంపడం జరిగిందని, అలాంటి చోట వెంటనే యూనిఫార్మ్స్ కుట్టించి ఇవ్వాలన్నారు. ముఖ్యంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, నల్గొండ మండలంలో పూర్తిస్థాయిలో క్లాత్ వచ్చినందున యూనిఫామ్స్ కుట్టే పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందించాలన్నారు. యూనిఫార్మ్స్ పంపిణీ ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. కేజీబీవీలు రెసిడెన్షియల్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలు, ఇతర పాఠశాలలో స్టిచ్చింగ్ పూర్తయిన చోట అన్ని ఆల్ట్రేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంఈఓ లతో మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రతిరోజు విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ 80 దాటాలని అలాగే ఉపాధ్యాయులు ,సిబ్బంది ఎఫ్ ఆర్ ఎస్ 98% దాటాలని ఆదేశించారు. సెలవులో ఉన్న వారు తప్ప అందరూ ఎఫ్ఆర్ఎస్ చేయాలని, ఈ విషయమై హెడ్మాస్టర్లు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్రావు ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాస్, ఎంఈఓ లు, ఆర్ సి ఓ లు,ఏ పి ఎం లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## కూరగాయల అలంకరణ తో మంకాలమ్మకు ప్రత్యేక పూజలు....

భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం......



మాదాపూర్: గుట్టల బేగంపేట్ లో ని ప్రసిద్ధ శ్రీ మంకాలమ్మ దేవాలయంలో మంగళవారం ఆషాడ మాస ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి మంగళవారం అమ్మవారికి కూరగాయలతో ప్రత్యేక అలంకరణ చేయడం ఇక్కడి ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా టమాటా, వంకాయ, బీరకాయ, దొండకాయ, బెండకాయ తదితర వివిధ రకాల కూరగాయలతో అమ్మవారి విగ్రహాన్ని అందంగా అలంకరించారు.ఆలయ కమిటీ సభ్యులు ఎం. గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కూరగాయల అలంకరణ చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ అందజేశారు .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆషాడ మాసంలో చేసే ఈ ప్రత్యేక పూజలతో భక్తుల కోరికలు నెరవేరుతాయని, ప్రతి ఏటా ఇదే తరహాలో పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

## జర్నలిస్టుల సంక్షేమమే టీజేఎంయూ లక్ష్యం -- రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్

అశ్వారావుపేట నియోజకవర్గ సమావేశాన్ని ఆగస్టు 15 లోపు నిర్వహించాలని ఆదేశం




ఖమ్మంఖమ్మంలోని టీజేఎంయూ యూనియన్ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గ కమిటీల సమావేశాలను త్వరితగతిన నిర్వహించాలని, ఆయా సమావేశాల్లో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటు పదవీ బాధ్యతలను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం టీజేఎంయూను ఏర్పాటు చేశామని, ఈ యూనియన్ ఎన్‌యూజే (ఐ) అనుబంధంగా పనిచేస్తోందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమిష్టిగా పనిచేసి జిల్లా వ్యాప్తంగా యూనియన్‌ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, వారి హక్కులు, సంక్షేమ పథకాలపై ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్ రాఘవేంద్ర, జిల్లా కోశాధికారి ఎం.ఎం. కుమార్, అశ్వారావుపేట అధ్యక్షులు నూనె హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 15 లోపు అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్ రాఘవేంద్ర, అశ్వారావుపేట అధ్యక్షులు నూనె హనుమంతరావు అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించి, నూతన సభ్యత్వ నమోదు, పదవీ బాధ్యతల అప్పగింత కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అశ్వారావుపేట డివిజన్, మండల స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులు, రిపోర్టర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టీజేఎంయూ సభ్యత్వాన్ని పొందడంతో పాటు, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిర్వహించే అవగాహన సదస్సులో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ")ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు సూచించారు.మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పురోగతిపై మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్‌పర్సన్,బూత్ స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని,ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ లో ఎటువంటి లోపాలు,వ్యత్యాసాలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా,భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.అనంతరం మందమర్రి మండలం అందుగులపేటలోని వాసవి పిబిఆర్ఎం రైస్ మిల్లు,లక్ష్మీ గణపతి పిబిఆర్ఎం రైస్ మిల్లులను సందర్శించి పెండింగ్ సిఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) అంశంపై సమీక్షించారు.మిల్లర్లతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్‌ను వెంటనే పూర్తి చేసి ప్రభుత్వానికి సకాలంలో అప్పగించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట తహసిల్దార్ దిలీప్ కుమార్,సంబంధిత అధికారులు,రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థిక లబ్ది పొందాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వరి సాగు కష్టతరమైన నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థికంగా లబ్ది పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రాయితీ విత్తనాలు,ఎరువుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని,రైతులు ప్రభుత్వ సూచనలను పాటిస్తు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థికంగా లబ్ది పొందాలని తెలిపారు.వరి సాగు మినహా పంట రకాన్ని ఎంచుకోవాలని,తక్కువ నీటి అవసరం గల పంటలను సాగు చేసి లబ్ది పొందాలని తెలిపారు.ఈ క్రమంలో రైతులకు రాయితీ విత్తనాలు,ఎరువులు అందించడం జరుగుతుందని,రైతులు తమ సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు,విత్తనాలు పొందాలని తెలిపారు.మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు,భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వంటశాలను పరిశీలించి ఆహారం తయారీ సమయంలో వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని,విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.తాండూరు మండలం ద్వారకాపురం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,మండల తహసిల్దార్ జ్యోత్స్న,ల్యాండ్ సర్వే ఎడి శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు భూముల సర్వే,రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని,భవిష్యత్తులో భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రికార్డులు,మోకా,పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించనున్నట్లు తెలిపారు.తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని,ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు.పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం,మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని,ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేస్తామని,ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని,మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని,పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ,పట్టాలో ఒక సర్వే నెంబరు,మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని,భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.భవిష్యత్తు భూ లావాదేవీలకు సంబంధించి మ్యాపు లో మార్పులు తప్పనిసరిగా నవీకరించడం,గ్రామంలో దాదాపు 90శాతం భూములకు శాశ్వత పరిష్కారం జరిగిందని,మిగిలిన భూమి న్యాయస్థానంలో కొనసాగుతున్న వివాదాల తీర్పు అనంతరం పరిష్కారం అవుతుందని తెలిపారు.రీ సర్వే అనంతరం అసలైన అర్హుల పేరిట భూ రికార్డులు ఉంటాయని,నక్షా పకడ్బందీగా రూపొందించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం తాండూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్,మండల ప్రత్యేక అధికారి అంజయ్య,తహసిల్దార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్,వ్యవసాయ అధికారి సుష్మ లతో కలిసి రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు.రైతులు ప్రభుత్వ సూచనల ప్రకారం పంట సాగు చేయాలని,ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలు,ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడంలో వైద్య బృందాలు ఎప్పటికప్పుడు చురుకుగా వ్యవహరించాలి .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడంలో వైద్య బృందాలు ఎప్పటికప్పుడు చురుకుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి జ్వరం, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటివి వస్తే తక్షణ చికిత్స అందించేందుకు మలేరియా, ఫీవర్ బృందాలు చురుకుగా పని చేయాలని చెప్పారు .రానున్న 2,3 రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ అధిక వర్షపాతం నమోదయ్యే ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు రాష్ట్ర విపత్తు నిర్వహణ సెక్రెటరీ తో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో వాతావరణ పరిస్థితిలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వాతావరణ పరిస్థితులను సమీక్షిస్తూ జిల్లాలో ఒకవేళ అధిక వర్షాలు నమోదైనట్లైతే ఎక్కడా రహదారి వ్యవస్థ దెబ్బతినకుండా ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. జ్వరం, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులకు తక్షణ చికిత్స అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో మందుల అందుబాటు, చికిత్సలకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమీక్షించారు. మలేరియా ప్రాజెక్ట్ అధికారులు క్షేత్రస్థాయిలో తిరగాలని, ప్రత్యేకించి మున్సిపాలిటీలపై దృష్టి సారించి ప్రతి మంగళ, బుధ, గురువారాలు మున్సిపాలిటీలలో పర్యటించాలని ,శుక్ర, శనివారాలు గ్రామపంచాయతీలలో పర్యటించాలని ఆదేశించారు. ఎక్కడైనా మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి వ్యాధులు సోకితే తక్షణమే చికిత్స ప్రారంభించాలని చెప్పారు. ఈ టెలికాన్ఫెరెన్స్ కు జిల్లా రెవిన్యూ అధికారి దశరథ్ ,రోడ్లు, భవనాల శాఖ ఎస్ ఈ పున్న మోహన్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాహుల్ ,జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా మలేరియా అధికారి, తదితరులు హాజరయ్యారు.

## భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ నల్గొండ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నషాయుక్త వికాసిత భారత్ ప్రారంభం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధిభారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ




శాఖ మై భారత్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ పట్టణంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వ నల్లగొండలో మంగళవారం నషా ముక్త యావ ఫర్ వికసిత భారత్ ప్రారంభోత్సవ కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలోని నాలుగు ఎన్ఎస్-ఎస్ యూనిట్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా అదనపు ఎస్పీ రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్కు దూరంగా ఉండాలని సూచించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షుడు గోలి అమరేందర్




రెడ్డి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మారం వెంకటరమణారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే శ్రీనివాస్ రాజు అధ్యాపకులు తదితరులు పాల్గొ న్నారు ం . ఎ న్ ఎ స్ ఎ స్ యూనిట్ల ప్రోగ్రామ్ ఆఫీసర్లు పి పుష్పలత డాక్టర్ ఏ వసంత చైతన్య సుధా ఆనంద్ మరియు వైస్ ప్రిన్సిపల్ కే మంజుల డాక్టర్ సాలయ్య డాక్టర్ మల్లేశ్వరి డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ అమరావతి ప్రొఫెసర్ జోత్స్న ,సీనియర్ లైబ్రేరియన్ డాక్టర్ ఎస్ రాజారామ్ ఇతర లెక్చరర్లు ఆఫీసు సిబ్బంది నషా ముక్త యువ ఫర్ వికసిత భారత్ ప్రధానాంశంగా వివిధ పోటీలు నిర్వహించారు మ్యూజిక్ పాటలు డాన్స్ స్లోగన్ మేకింగ్ పెయింటింగ్ షార్ట్ ఫిలిం మైమ్ , నాటకాలు అంశాలలో పోటీలు నిర్వహించారు విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే.శ్రీనివాసరాజు , జిల్లా యువజన అధికారి శ్రీ గౌతమ్ రెడ్డి మరియు జిల్లా యువ యువత మరియు ఆటలు అక్బర్ అలీ గారు గారు మరియు ఇతర అతిథులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలి..

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ((ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్యార్థుల ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఏకరూప దుస్తులను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కుట్టు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టు పనులను వేగవంతం చేసి,నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడి ఏకరూప దుస్తుల తయారీ పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని,ప్రతి విద్యార్థి కొలతలను సరిగ్గా తీసుకుని,వారి కొలతలకు అనుగుణంగా దుస్తులు కుట్టాలని,పనులలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ,ఉపాధి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.మహిళా సంఘాలకు బ్యాంకులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నాయని,మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సుభాష్,సంబంధిత అధికారులు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మను, సంస్కృతిని ప్రతిబింబించేలా అవార్డుల రూపకల్పన ఉండాలి.

విజేతల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, విశ్వాసనీయంగా జరగాలని అధికారులకు సూచన.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .తెలంగాణ టెలివిజన్ రంగంలోని ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా అందజేయనున్న 'తెలంగాణ రాష్ట్ర టెలివిజన్ అవార్డ్స్ ' నిర్వహణకు సంబంధించిన విధివిధానాలు, లోగో, అవార్డు కేటగిరీలపై రాష్ట్ర సచివాలయంలో కమిటీ సభ్యులతో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష



సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మను, సంస్కృతిని ప్రతిబింబించేలా అవార్డుల రూపకల్పన ఉండాలని, విజేతల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, విశ్వసనీయంగా జరగాలని అధికారులకు సూచించారు.టెలివిజన్ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులతో పాటు న్యూస్ ఛానెల్స్ యాంకర్లు, ప్రజెంటర్లకు కూడా ఈ అవార్డుల ద్వారా ప్రత్యేక గుర్తింపు కల్పించేలా కేటగిరీలను రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.అదేవిధంగా, బహుభాషా కోవిదులు, మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు పేరుతో ప్రత్యేక వారసత్వ పురస్కారం ఏర్పాటు చేసే అంశంపై గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారితో చర్చించి త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

# అసత్యాలు పదేపదే వల్లెవేస్తున్న వైసీపీకి రాజకీయ సమాధి తప్పదు



రాయదుర్గంజూలై 28 : మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ. అసత్యాల పునాదులపై ప్రారంభమైన వైసీపీ తన ప్రస్థానంలో కీలకమైన అంశాల్లో ఏనాడూ నిజం చెప్పిన పాపాన పోలేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అత్యంత పకడ్బందీగా డీఎస్సీ పోటీ పరీక్ష నిర్వహిస్తే పదేపదే సత్యదూరమైన ఆరోపణలు చేయడం ఆ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనమని దుయ్యబట్టారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో డీఎస్సీపై వైసీపీ వైఖరిని ఆయన తీవ్రంగా ఎండగట్టారు. అక్రమాలు జరిగాయని నిరూపించదగ్గ స్పష్టమైన ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని నారా లోకేష్ చేసిన సవాలును జగన్ ఎందుకు స్వీకరించలేదని నిలదీశారు. బహుశా నిజం చెబితే జగన్ తల వేయి ముక్కలు అవుతుందేమో..! అన్న శాపం ఏమైనా ఉందేమోనని ఎద్దేవా చేశారు. జగన్‌ది ఒక బూర్జువా మనస్తత్వమని కాలవ ఆరోపించారు. ఆయనకు పేదల పట్ల వ్యతిరేకత, చిన్నచూపు, ఏహ్యాభావం ఉన్నాయన్నారు. సర్కారు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగై పేదలు చదువుకుని తమ ప్రతిభతో అత్యున్నత స్థాయికి ఎదగడం ఆయనకు ఇష్టం ఉండదన్నారు. అందుకే అడుగడుగునా జగన్ అతని పార్టీ నాయకులు డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 148 రోజుల్లోనే అత్యంత పకడ్బందీగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందిని ఉపాధ్యాయ పోస్టుల్లో నియమించిన ఘనత లోకేష్ బాబుకు దక్కుతుందన్నారు. అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా పరీక్షల నిర్వహణ, నియామకాలు జరిగాయని పేర్కొన్నారు. వాస్తవానికి జాతీయస్థాయిలో జరిగే జేఈఈ లాంటి పరీక్షల నిర్వహణలో అనుసరించిన అత్యుత్తమ ప్రమాణాలు డీఎస్సీలో కూడా పాటించడం జరిగిందన్నారు. డీఎస్సీపై అసత్య ఆరోపణలు చేయడం వైసీపీ దుర్మార్గ ధోరణికి నిదర్శనమన్నారు. వైసీపీ చేస్తున్న ఆరోపణలు ఉపాధ్యాయ వృత్తిలో కొలువుదీరిన అత్యంత ప్రతిభావంతులను అవమానించడమే అవుతుందన్నారు. వారి మేధస్సును పరిహసించడం కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఐదేళ్ల వైకాపా పాలనలో జగన్ ఏనాడూ ఒక ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయకుండా పేదల విద్యను అపహాస్యం చేశారని ఆరోపించారు. 23 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ప్రగల్భాలు పలికిన ఆయన, 2024 ఎన్నికల ముందు ఉత్తుత్తి నోటిఫికేషన్ ఇచ్చి మిన్నకుండిపోయారని విమర్శించారు. నిరుపేదలు ఎక్కువగా చదువుకుంటున్న ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని, మౌలిక వసతులు కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. అలాగే పాఠశాలల్లో అవసరమైన మౌలిక సౌకర్యాలను కూడా మెరుగుపరుస్తున్నామన్నారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందించగలిగితే సామాన్యుడు కూడా అత్యున్నత స్థాయికి ఎదగగలడన్నారు. పేదరికం నుంచి వచ్చిన వారికి సమాజం పట్ల గౌరవం, విశ్వాసం ఎక్కువన్నారు. అలాంటి వారి వల్ల సమాజానికి చాలా మేలు జరుగుతుందని చెప్పడానికి అట్టడుగు స్థాయి నుంచి భారత రాజ్యాంగ నిర్మాతగా ఎదిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్ప ఉదాహరణ అన్నారు. అదే లక్ష్యంతో నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి విద్యా ప్రమాణాలు మెరుగుపరుస్తున్నారన్నారు. ఆయన తీసుకుంటున్న చర్యల వల్ల నేడు సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్యతో పాటు ఉత్తీర్ణత శాతం కూడా పెరుగుతోందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు కూడా ప్రభుత్వ స్కూళ్లలో చేరుతున్నారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందన్న భరోసా ఇవ్వడం వల్లే ప్రైవేటు పాఠశాలలకు సమానంగా సర్కారు బడులు ఎదుగుతున్నాయన్నారు. ఒక ఆదర్శమైన విద్యా వ్యవస్థను రాష్ట్రంలో తీర్చిదిద్దడానికి లోకేష్ నిత్యం ఎంతో శ్రమిస్తున్నారన్నారు. మెరుగుపడుతున్న విద్యా వ్యవస్థ గురించి తక్కువ చేసి, నీచంగా మాట్లాడడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇలాంటి ఆరోపణలతో ఆ పార్టీకి రాజకీయ సమాధి తప్పదని ఎమ్మెల్యే కాలవ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిశీలాకులు గుర్రప్ప, సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజారి శివ లు పాల్గొన్నారు.

## శాఖం బరీ ఉచ్చావాలు

రేపల్లె జులై 28 : గ్రామదేవత శ్రీ శ్రీ భూరుగలమ్మఅమ్మవారి కి ఆషాఢ గురు పౌర్ణమి సందర్భంగా ఈనెల 29 వతేధి ఉదయం 8 గంటలకు108 జలబిందెలతో పంచామృత,పలరసాలతో అభిషేకం జరుతుందని ఆలయ అర్చకులు తెలియజేశారు.సాయంత్రం 6 గంటలకుశాకంబరి దేవిగా అలంకరణ వర్షాలు కురువాలని అమ్మవారికి ప్రతి ఇంటినుండి జలబిందేలు తీసుకువచ్చి అభిషేకం కురావలని కొరియరు

## శరభవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.ఎఓ చక్రధర్



రాజవొమ్మంగి, జులై 14 యూరియా డిఎపి ఎరువులు కొరకు రైతులు తమ పంట నమోదు తప్పనిసరని ఎఓ చక్రధర్ అన్నారు. రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో స్థానిక రామాలయం వద్ద మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎఓ మాట్లాడుతూ అన్ని పంటలకు రైతులు తమ పరిధిలోని సచివాలయాల్లో అగ్రికల్చర్ సిబ్బంది ద్వారా ఇ క్రాప్ నమోదు చేయించుకోవాలని, ఇ క్రాప్ బుకింగ్ ఆధారంగానే విత్తనాలు, ఎరువులు ఇవ్వటం జరుగుతోందన్నారు రైతులు తమ పంటలకు బీమా చెయ్యిశీచుకోవాలని, వరికి ఎకరాకి 648 రూ., పత్తికి 1924/. రూ. ప్రీమియం చెల్లిశీచాలని సిఎస్సి కేంద్రాల్లో గాని, మీ సేవా కేంద్రాల్లో గాని ప్రీమియం చెల్లించుకోవచ్చని, భీమా మొత్తం వరికి 42500/.రూ. పత్తికి భీమా 38461రూ. లని, పత్తికి భీమా చివరి తేదీ జూలై 31అని, వరికి ఆగస్టు 15 అని తెలిపారు. యూరియా, డిఎపిలు మాత్రమే ఎపి ఎఐఎంఎస్ ద్వారా మాత్రమే అమ్మకం చెయ్యడం జరుగుతుందని తెలిపారు మండలంలో 250 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. అలాగే ఎఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు మాట్లాడుతూ రైతులు సహజ ఎరువులతో వ్యవసాయం చేయడం వల్ల భూసారం పెరుగుతుందని తద్వారా పలు ప్రయోజనాలు కలుగుతాయని, రసాయన ఎరువులు తగ్గించాలన్నారు. అగ్రికల్చర్ సిబ్బంది విఎఎలు భరద్వాజ్, సంధ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా గూడ్స్ వాహనాలు ఢీ. ఒకరు మృతి



రాజవొమ్మంగి, జులై 28 ‌: పోలవరం జిల్లా సరిహద్దు ప్రాంతమైన కాకరపాడు సమీపంలో ఎదురెదురుగా వస్తున్న గూడ్స్ వాహనాలైన ఐచర్, అశోక్ లేలాండ్ మినీ వ్యాన్లు ఢీ కొన్నాయి లేలాండ్ మినీ వాహనంలో ఉన్న డ్రైవర్ స్పాట్ లో మృతి చెందాడు. ఈ సంఘటనపై రాజవొమ్మంగి ఎస్సై వెంకట్రావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం మధ్యాహ్నం 3గం.ల సమయంలో అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కాకరపాడు సమీపంలో అశోక్ లేలాండ్ మినీ వాహనం రాజవొమ్మంగి నుంచి కొయ్యూరు వెళ్తుండగా, కొయ్యూరు నుంచి రాజవొమ్మంగి యూరియా బస్తాలు లోడుతో వస్తున్న ఐచర్ వ్యాను కొయ్యూరు, రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్స్ సరిహద్దులు ప్రాంతాల్లో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో అశోక్ లైలాండ్ మినీ వాహనంలో ఉన్న డ్రైవర్ కొట్టే దొరబాబు(20) గొలుగొండ మండలం కొంగసింగి గ్రామానికి చెందిన వ్యక్తి ఘటనా స్థలంలో మృతి చెందాడు క్యాబిన్లో ఉన్న మరొక వ్యక్తి గాయపడ్డాడు. ఐషర్ వ్యాన్ లో ఉన్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు వారిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మీ భూమి మీ హక్కు భూ రీసర్వేపై గ్రామసభ



రాజవొమ్మంగి, జులై 28 మండలంలోని రాజవొమ్మంగి గ్రామంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం మండల తహశీల్దార్ స్వామి అధ్యక్షతన మీ భూమి మీ హక్కు కార్యక్రమం ద్వారా భూములు రీ సర్వేపై గ్రామ సభ నిర్వహించారు ఈ గ్రామసభలో తహశీల్దార్ మాట్లాడుతూ వందేళ్ల పైబడి ఉన్న ఈ భూ రికార్డులను మీ భూమి మీ హక్కు రీసర్వే ద్వారా సమస్యలుంటే పరిష్కారించడం జరుగుతుందని తెలిపారు వారసత్వంగా వచ్చిన భూములకు తమ ఆమోదంతో తమ కుటుంబ సభ్యులకు ఇచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నూతన పాసుపుస్తకాలు పొందవచ్చాన్నారు రైతులు తమ పొలాల్లోకి రీ సర్వేపై వచ్చే రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎపి ఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నేతకానీ మహర్ సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి



ఖానాపూర్ నియోజకవర్గం జూలై 28; : నేతకానీ మహర్ సమాజానికి జనాభా నిష్పత్తి మేరకు రాజకీయ, నామినేటెడ్ పదవులు కేటాయించి పరిపాలనలో భాగస్వామ్యం కల్పించాలని నేతకానీ కుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో లక్షలాది జనాభా ఉన్నప్పటికీ తమ సమాజానికి రాజకీయంగా తగిన గుర్తింపు దక్కడం లేదని వారు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో నేతకానీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో తమ సమాజానికి ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమని, రెండో విడతలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో పదవులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ బోర్డులు, కార్పొరేషన్లలో సముచిత అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ సమాజాన్ని కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా అభివృద్ధిలో భాగస్వామిగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నేతకానీ కుల సంఘం రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నాయకులు మాట్లాడుతూ సమాజ హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

## బిర్సాయిపేట్‌లో సార్ సర్వే విజయవంతం....
## జీపీఓ, బీఎల్ఓ, బీఎల్ఏలకు ఘన సన్మానం...



ఖానాపూర్ నియోజకవర్గం జూలై 28; ఉట్నూరు మండలం బిర్సాయిపేట్ గ్రామపంచాయతీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సార్ సర్వేను 100 శాతం పూర్తి చేసిన సందర్భంగా గ్రామ జీపీఓ, బీఎల్ఓ, బీఎల్ఏలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ శ్రీమతి సిపెల్లి సరిత--రాజేష్, ఉపసర్పంచ్ మానాల ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి మాణిక్‌రావు ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ప్రజల సహకారంతో సర్వే విజయవంతంగా పూర్తైందని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## దేవునిగూడెంలో ఉపాధి హామీ పనుల ప్రారంభం....
## గ్రామ సర్పంచ్ ఎండపెల్లి గంగన్న....



ఖానాపూర్ నియోజకవర్గం జూలై 28; దస్తురాబాద్ మండలంలోని దేవునిగూడెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) కింద చేపట్టనున్న పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ ఎండపెల్లి గంగన్న పనులను ప్రారంభించి, ఉపాధి హామీ పనులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు, కూలీలకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కీలకంగా దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుజ్జుల గంగన్న, టీఏ గోవింద్, గ్రామ కార్యదర్శి వంశీ, వార్డు సభ్యుడు చెవులమద్ది రాజేందర్, కరోబార్ శేఖర్, మహిళలు, మేట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నచ్చన్ ఎల్లాపూర్‌లో పారం పాండు పనులను
## పరిశీలించిన డీఆర్డీఓ పీడీ విజయలక్ష్మి...

ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచన...



ఖానాపూర్ నియోజకవర్గం జూలై 28; నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో చేపడుతున్న పారం పాండు పనులను డీఆర్డీఓ పీడీ విజయలక్ష్మి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యతను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ, గ్రామాల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ఇంకుడు గుంతలను విస్తృతంగా నిర్మించాలని, భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడే



పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పారం పాండు పనులను నాణ్యతా ప్రమాణాలతో, పారదర్శకంగా నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రతి పనిని బాధ్యతాయుతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కడం మండల అధ్యక్షుడు బొడ్డు గంగన్న, సర్పంచ్ స్పందన, ఏపీఓ జయదేవ్, గ్రామ కార్యదర్శి శాంత, టీఏలు కాంతారావు, గణేష్, ఎఫ్ఏ కమలాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు,వాటర్ బాటిల్స్ పంపిణీ



, నందలూరు, జులై 28 : ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నందలూరు శాఖ ఆధ్వర్యం లో శ్రీ సౌమ్యనాథ స్వామివారి కల్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు,వాటర్ బాటిల్స్ పంపిణీ చెయ్యడం జరిగింది. ముందుగా రాజంపేట రీజినల్ మేనేజర్ రాఘవేంద్ర, నందలూరు మేనేజర్ కళ్యాణి లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం భక్తులకు మజ్జిగ, వాటర్ బాటిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, మాజీ ఎంపీపీ పల్లె సుబ్రహ్మణ్యం, గ్రామీణ బ్యాంకు స్టాఫ్ జాహ్నవిదర్,రవికుమార్, శ్రీనివాసరావు,శ్రీరామ్ కుమార్,ప్రవీణ్,శ్రీకాంత్,విశ్వమణి పాల్గొన్నారు.

### జనసేన ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ఆటోలు

### ప్రారంభించిన జనసేన రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ



నందలూరు జూలై 28 : కడపజిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణం సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భక్తులకు ఉచిత ఆటోలను రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ మంగళవారం నాడు ప్రారంభించారు. స్వామివారి కల్యాణానికి విచ్చేస్తున్న భక్తులు ఆలయం వరకు వెళ్లడానికి, రావడానికి భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉచిత ఆటో సర్వీస్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందుగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయనను అర్చకులు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, జనసేన పర్యవేక్షణ కమిటీ మెంబర్ గురివిగారి వాసు, జనసేన నాయకులు తోట కేదార్నాథ్, కె ఎస్ నరసింహ, మస్తాన్ రాయల్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హసన్ పర్తి మండలం జులై 28 రహదారి మౌలిక వసతుల బలోపేతానికి కేంద్ర సహకారం కోరిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కీలక రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడంతో పాటు జాతీయ రహదారిపై అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, మంగళవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని కరుణాపురం నుండి పెద్ద పెండ్యాల, నర్సింగరావుపల్లి, ఎలుకుర్తి, ధర్మసాగర్ మండల హెడ్క్వార్టర్, దేవునూర్, సోమ దేవరపల్లి, దామెర, ఎల్కతుర్తి మండల హెడ్క్వార్టర్ వరకు ఉన్న రోడ్డును విస్తరించి బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఈ రోడ్డు హైదరాబాద్ నుండి కరీంనగర్, సిద్ధి పేటకు వెళ్లే వాహనాలు వరంగల్ వెళ్లే అవసరం లేకుండా 163, 563 జాతీయ రహదారులను అనుసంధానించే కీలక మార్గమని, వేలాది మంది ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపార వర్గాలు నిత్యం వినియోగిస్తున్నారని వివరించారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా ఈ రహదారిని అభివృద్ధి చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. అలాగే యాదాద్రి--వరంగల్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163) నాలుగు లైన్ల విస్తరణ సమయంలో పలు గ్రామాల్లో నిర్మించిన సర్వీస్ రోడ్ల మధ్య మిగిలిపోయిన లింకులను పూర్తి చేయాలని కోరారు. నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, ఘన్‌పూర్ స్టేషన్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల పరిధిలో సర్వీస్ రోడ్లు ఉన్నప్పటికీ వాటి మధ్య అనుసంధానం లేకపోవడంతో స్థానిక ప్రజలు ప్రధాన రహదారినే వినియోగించాల్సి వస్తోందని తెలిపారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని వివరించారు. అవసరమైన భూమి ఇప్పటికే సేకరించిన నేపథ్యంలో మిగిలిన లింకుల నిర్మాణానికి వెంటనే ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర రోడ్డు మరియు మౌలిక సదుపాయాల నిధి (సీఆర్ఐఎఫ్) 2025--26 కింద తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపాలని కోరారు. నర్సంపేట--నందిగామ రహదారి విస్తరణ, భట్టుపల్లి--హంటర్ రోడ్ మార్గ అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. ఈ ప్రాజెక్టులు అమలైతే గ్రామీణ ప్రాంతాల అనుసంధానం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక అవసరాలకు సంబంధించిన ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదం తెలపాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. వినతులను సానుకూలంగా పరిశీలిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

# వరంగల్ జిల్లా ప్రత్యేక ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



హసన్ పర్తి మండలం జులై 28 వరంగల్ జిల్లా ప్రత్యేక ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో మరిన్ని అవకాశాలు కల్పించడంతో పాటు, ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ప్రధానంగా వరంగల్ నుంచి చేనేత, వస్త్ర ఉత్పత్తులు, వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ఎగుమతిదారులకు అందించిన ఆర్థిక సహాయం, మార్కెటింగ్ మద్దతు, నాణ్యత ధ్రువీకరణ, అంతర్జాతీయ మార్కెట్లలో ప్రవేశానికి చేపట్టిన కార్యక్రమాలు ఏమిటి అని లోక్‌సభలో ప్రశ్న లేవనెత్తారు. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద వరంగల్ ఉత్పత్తులకు ఎగుమతుల పరంగా విశేష అవకాశాలు ఉన్నాయని లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. డిస్ట్రిక్ట్స్ యాజ్ ఎక్స్‌పోర్ట్ హబ్స్ కార్యక్రమం కింద వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల్లో టెక్స్‌టైల్స్, వరంగల్ చేనేత తివాచీలు, గార్మెంట్లు, మామిడి, బియ్యం, మొక్కజొన్నలను ఎగుమతి సామర్థ్యం కలిగిన ప్రధాన ఉత్పత్తులుగా గుర్తించినట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా ఎగుమతుల వృద్ధికి రూ.25,060 కోట్లతో కేంద్ర ప్రభుత్వం 'ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ మిషన్'ను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. వాణిజ్య రుణాలు, వడ్డీ రాయితీలు, క్రెడిట్ గ్యారంటీలు, నాణ్యత ప్రమాణాలు, బ్రాండింగ్, ప్యాకేజింగ్, లాజిస్టిక్స్, అంతర్జాతీయ మార్కెట్ యాక్సెస్ వంటి అంశాల్లో ఎగుమతిదారులకు మద్దతు అందించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,వరంగల్ ప్రత్యేకత కలిగిన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు. వరంగల్ రైతులు, చేనేత కార్మికులు, చిన్న పరిశ్రమలకు ప్రపంచ మార్కెట్లలో అవకాశాలు పెరిగేలా పార్లమెంట్ వేదికగా నిరంతరం తన గళం వినిపిస్తానని పేర్కొన్నారు.

## భారత బొమ్మల పరిశ్రమ అభివృద్ధికి కేంద్రం కీలక చర్యలు

## బొమ్మల దిగుమతులు 37.5% తగ్గుదల, ఎగుమతులు 89% వృద్ధి - కేంద్రం

టాయ్ పరిశ్రమకు ప్రోత్సాహం – సుంకం 70%కి పెంపు..ఎంపీ బాలశౌరి ప్రశ్నకు సమాధానం



మచిలీపట్నం భారత బొమ్మల పరిశ్రమ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందని కేంద్ర వాణిజ్య ఉ పరిశ్రమ శాఖ తెలిపింది. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఈ వివరాలు వెల్లడించారు. 2026 జూలై 4-7 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించిన 17వ టాయ్ బిజ్ ఎగ్జిబిషన్‌లో 400 భారతీయ బ్రాండ్లు, 40 దేశాల కొనుగోలుదారులు పాల్గొన్నారని కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం ప్రత్యేక టాయ్ పాలసీ లేకపోయినా, 14 మంత్రిత్వ శాఖలతో నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ టాయ్స్ ఎన్ ఎ పి టి అమలు చేస్తున్నామని తెలిపింది. బొమ్మలపై కస్టమ్స్ సుంకాన్ని 20% నుంచి 70%కి పెంచడం, నాణ్యత నియంత్రణ ఉత్తర్వులు అమలు, బి ఐ ఎస్ లైసెన్సుల మంజూరు, టాయ్ క్లస్టర్ల అభివృద్ధి, 700కు పైగా స్టార్టప్‌లకు గుర్తింపు,ఎగుమతిదారులకు మద్దతు వంటి చర్యలు చేపట్టినట్లు వివరించింది.ఈ ఫలితంగా 2018-19తో పోలిస్తే 2025-26 నాటికి బొమ్మల దిగుమతులు 37.5% తగ్గగా, ఎగుమతులు 89.1% పెరిగాయి. 2019లో బి ఐ ఎస్ ప్రమాణాల బొమ్మలు 33% ఉండగా 2025 నాటికి 95%కి పెరిగాయని కేంద్రం తెలిపింది. ప్రస్తుతం భారత్ అమెరికా, యూకే, జర్మనీ తదితర దేశాలకు బొమ్మలు ఎగుమతి చేస్తూ నికర ఎగుమతిదారుగా ఎదిగిందని పేర్కొంది.

## పాఠశాల దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

నారాయణ స్కూల్ లో విద్యార్థి కేబినెట్ ప్రమాణ స్వీకారం – అతిథిగా గొర్రెపాటి గోపీచంద్

స్మార్ట్ వర్క్, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు సాధించాలి ....గొర్రెపాటి గోపీచంద్





మచిలీపట్నం పాఠశాల దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. స్థానిక నారాయణ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ లో విద్యార్థుల పాఠశాల కేబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. సాయి సుధీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థిని కుమారి ఐ. నవ్య శ్రీకృతి నృత్యంతో ప్రారంభమైంది. విద్యార్థులను ఉద్దేశించి గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ, విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి ఉండాలని సూచించారు. హార్డ్ వర్క్ కన్నా స్మార్ట్ వర్క్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, మెమరీ డెవలప్ మెంట్ కోసం బ్రహ్మీ ముహూర్తంలో చదవాలని, మంచి ఆహారం, యోగా, తగిన విశ్రాంతి అవసరమని తెలిపారు.క్లస్టర్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమశిక్షణ, హ్యాండ్ రైటింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ జీవితంలో ఉన్నతికి దోహదపడతాయన్నారు. హైస్కూల్ కో ఆర్డినేటర్ కిరణ్ బాబు విద్యార్థులు బద్ధకాన్ని వదిలి ఏ రోజు పని ఆ రోజు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ జె. భవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ ఎం. దివ్య వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిగరెట్ వ్యాపారుల దోపిడీని అరికట్టినందుకు జేసీ యం నవీన్ కు అభినందనలు తెలిపిన, బీసీ సంక్షేమ సంఘం



మచిలీపట్నం మచిలీపట్నంలో సిగరెట్ వ్యాపారుల దోపిడీకి అడ్డుకట్ట వేసినందుకు, కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ ను మంగళవారం ఆయన చాంబర్లో బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా నాయకులు కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు తెలియజేసి పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీ.సీ సంఘ నాయకులు శేకు బోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి సిగరెట్ వ్యాపారులు వివిధ దశల్లో ధూమపాన ప్రియులను దోచుకోవడం జరిగిందన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించగా ఆయన తక్షణమే స్పందించి త్వరితగతిన సమస్యను పరిష్కరించి సిగరెట్ వ్యాపారుల దోపిడీని అరికట్టినందుకు జె.సి నవీన్ కు కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు తెలియజేసి పుష్ప గుచ్చం తో సత్కరించినట్లుగా సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో భోగిరెడ్డి సుభాని, బి. ప్రసాద్, బి.నాగరాజు, సి.నాంచారయ్య తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై లోకేష్ రాజీనామా చేయాలి ...మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్

## డీఎస్సీ, స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు - విచారణ ఎదుర్కోవాలని, వైసీపీ డిమాండ్

బోండా ఉమాకు మంత్రి బాధ్యతలు అప్పగించండి ... పేర్ని నాని



మచిలీపట్నం డీఎస్సీ నియామకాలు, స్పోర్ట్స్ కోటా వ్యవహారంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్ చేశారు. డీఎస్సీ ప్రక్రియలో పారదర్శకత లేదని, మెరిట్ జాబితాలను సెక్రటేరియట్‌లో మాత్రమే ఉంచారని పేర్ని నాని మండిపడ్డారు. అర్హత లేని వారికి ఉద్యోగాలు ఇచ్చారని, టెట్/డీఎస్సీ రాయకుండానే కొందరికి నియామకాలు చేశారని ఆరోపించారు.స్పోర్ట్స్ కోటాలో జాతీయ, రాష్ట్ర పతక విజేతలకు అన్యాయం జరిగిందని, జీవోను పరీక్షలకు ముందు తీసుకొచ్చి



నియామకాల తర్వాత మార్చారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై కోర్టు విచారణకు ఆదేశించిన నేపథ్యంలో మంత్రి లోకేష్ విచారణ ఎదుర్కోవాలని అన్నారు.మంత్రి పదవి ఆశిస్తున్న బోండా ఉమాకు ఆ బాధ్యతలు అప్పగించి, ఆయనతోనే విచారణ చేయించండి" అని పేర్ని నాని వ్యాఖ్యానించారు. డీఎస్సీ అంశంపై ప్రభుత్వం బహిరంగ చర్చకు సిద్ధమైతే తాము రెడీ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ఇన్చార్జిలు పేర్ని కిట్టు, ఉప్పల రాము, సింహాద్రి వికాస్ బాబు, దేవబక్తుని చక్రవర్తి, విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీఎస్సీపై పేర్ని నాని విష ప్రచారం.
## 16,347 మంది ఉపాధ్యాయుల ప్రతిభను అవమానించినట్టే....టీడీపీ నేతలు

డీఎస్సీపై పేర్ని నాని విష ప్రచారం.
16,347 మంది ఉపాధ్యాయుల ప్రతిభను అవమానించినట్టే....టీడీపీ నేతలు

మచిలీపట్నం ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని వైసీపీకి డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదు -- కూటమి ప్రభుత్వం భర్తీ చేసిన 16,347 పోస్టులపై అసత్య ప్రచారం మానుకోవాలి -- మాజీ మంత్రి వ్యాఖ్యలను సోషల్ మీడియా వేదికగా డీఎస్సీ ఉపాధ్యాయులంతా తిప్పికొట్టాలని పిలుపు



మాజీ మంత్రి పేర్ని నాని డీఎస్సీ నియామకాలపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో కనీసం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి, చివరకు ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిన నాయకులు నేడు డీఎస్సీ గురించి మాట్లాడటం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు.వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని, వేలాది మంది నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడిన నాయకులకు నేడు డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీ మేరకు 16,347 డీఎస్సీ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేసి వేలాది మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. ఒక మాజీ మంత్రిగా బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన వ్యక్తి వేలాది మంది యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. మాజీ మంత్రి చేసిన ఆరోపణలను ప్రతి ఒక్కరూ తమ అనుభవాలతో తిప్పికొట్టాలని, లేకపోతే ఆయన చెప్పిందే నిజమని ప్రజల్లో అపోహలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. వైసీపీ పాలనలో ఉపాధ్యాయులను విద్యా సేవలకు కాకుండా బ్రాందీ షాపుల వద్ద విధులు నిర్వహించే పరిస్థితి తీసుకొచ్చిన ప్రభుత్వం, నేడు ఉపాధ్యాయుల సంక్షేమం గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని దిగజార్చిన చరిత్ర వైసీపీదేనని, అలాంటి నాయకులు ఇప్పుడు డీఎస్సీపై నీతులు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.గత ఐదేళ్లలో కనీసం ఒక్క డీఎస్సీ పోస్టు కూడా భర్తీ చేయని వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేపట్టిన నియామకాలపై తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు.రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా పేర్ని నాని పేరు ఇళ్ల పట్టాల వ్యవహారంతో మారుమోగుతోందని, అలాంటి సమయంలో ఆ అంశాలకు సమాధానం చెప్పకుండా మంత్రి నారా లోకేష్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, ఎలాంటి దొంగ పట్టాలు పంపిణీ చేయలేదని సవాళ్లు విసిరిన పేర్ని నాని, హైకోర్టు పరిశీలన అనంతరం వెలుగులోకి వచ్చిన అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన విచారణలో సంబంధిత అధికారి తాను అప్పటికే అక్కడి నుంచి బదిలీ అయ్యానని, ఆ సంతకాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.అంతేకాకుండా, ఎన్నికల ముందు రాత్రివేళల్లో ప్రజలను ప్రభావితం చేసే ఉద్దేశంతో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆ పట్టాలను పేర్ని నాని కుమారుడు ఏ హోదాలో పంపిణీ చేశారని నిలదీశారు. ప్రభుత్వ అధికారిక ప్రక్రియను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం ఇళ్ల పట్టాలను వినియోగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు.జీఓ 463 ప్రకారం అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూములను మాత్రమే పేదలకు పంపిణీ చేయాలని స్పష్టంగా ఉన్నప్పటికీ, అభ్యంతరాలున్న భూములకే పట్టాలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. లోకేష్‌పై విమర్శలు చేసే ముందు ఈ అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తాను చేసిన తప్పులను సమర్థించుకోవడం కోసం డీఎస్సీ వంటి సున్నితమైన అంశాలను రాజకీయంగా ఉపయోగించుకోవడం పేర్ని నానికి అలవాటైందని ఆరోపించారు. నిజాయితీగా ఒక్కరోజైనా రాజకీయాలు చేసి ఉంటే నేడు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 16,347 డీఎస్సీ పోస్టులను భర్తీ చేసి యువతకు ఉద్యోగాలు కల్పించిందని, గతంలోనూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో లక్షలాది మంది ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం మాత్రం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా ఉన్న ఉపాధ్యాయులను బ్రాందీ షాపుల వద్ద విధులు నిర్వహించే పరిస్థితి తీసుకొచ్చిందని విమర్శించారు. ప్రజలు వైసీపీ చేసిన ప్రతి తప్పును గుర్తుంచుకున్నారని, ఓటు రూపంలో ఇప్పటికే తీర్పు చెప్పారని, ఇదే వైఖరి కొనసాగితే మరో నాలుగు తరాల పాటు ఆ పార్టీకి రాజకీయ మనుగడ ఉండదని టీడీపీ నాయకులు హెచ్చరించారు. టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పంచపర్వాల కాశీ విశ్వనాథం, టౌన్ పార్టీ అధ్యక్షుడు లోగిశెట్టి స్వామి, 10వ డివిజన్ ఇన్‌చార్జి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఐ. దిలీప్, జనసేన నాయకులు మాదివాడ రాము, తలారి సోమశేఖర్,35 వ డివిజన్ అమీన్, బాజానీ లు పాల్గొన్నారు.

## సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహింపు






మచిలీపట్నంసెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని సంరక్షించడం, సహజ వనరులను కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించబడింది.కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని పొదుపుగా వినియోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, భావితరాల కోసం ప్రకృతిని కాపాడుకోవడం వంటి అంశాలపై విద్యార్థులు అవగాహన సందేశాలు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రెవ. ఫా. నక్కా డేవిడ్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ రెవ. సిస్టర్ లిసమ్మ జోసెఫ్, చీఫ్ కోఆర్డినేటర్ రెవ. ఫా. వినయ్ విద్యార్థుల ఉత్సాహభరితమైన పాల్గొనడాన్ని అభినందించారు. ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి చిన్న చిన్న చర్యలు కూడా గొప్ప మార్పుకు దోహదపడతాయని కరస్పాండెంట్ రెవ. ఫా. నక్కా డేవిడ్ రాజు అన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం ఉండకూడదు

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయాలి

తాగునీటి, మరుగుదొడ్ల పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలి....జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



మచిలీపట్నం గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా విషయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్), ఐసీడీఎస్, జిల్లా పంచాయతీ తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఆయా పనుల వారీగా పురోగతిని సమీక్షించారు. జిల్లాలో తాగునీటి పరిస్థితిపై సమగ్రంగా సమీక్షించిన కలెక్టర్, వర్షాభావ పరిస్థితుల వల్ల రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో వ్యవహరించాలని సూచించారు. కాలువల ద్వారా వచ్చే నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట మోటార్లు, పంపులు, ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉంటే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా విషయంలో రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.గత



సమావేశంలో నిర్దేశించిన ఐహెచ్‌హెచ్ఎల్ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల (ఐహెచ్‌హెచ్ఎల్) పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి తదుపరి సమీక్ష సమావేశం నాటికి పూర్తి స్థాయిలో గ్రౌండ్ చేయాలని స్పష్టం చేశారు. నిధుల కొరత కారణంగా ఎక్కడా పనులు నిలిచిపోకుండా అవసరమైతే గ్రామపంచాయతీ నిధులను వినియోగించి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కొత్తగా మంజూరైన వ్యక్తిగత గృహ మరుగుదొడ్లను కూడా ఆలస్యం లేకుండా ప్రారంభించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సీఎస్ఆర్, ఇతర అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టులను కూడా వేగవంతం చేసి, సంబంధిత సంస్థలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ సోమశేఖర్, ఈఈ నటరాజ్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డిపిఓ ఎం ధనలక్ష్మి, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఆనంద్, డివిజన్లు, మండలాల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర హాస్పిటల్ డాక్టర్ శరత్ చంద్రను కలిసిన మహేష్ బాబు ఫ్యాన్స్



మచిలీపట్నం మచిలీపట్నం మహేష్ బాబు ఫ్యాన్స్ సభ్యులు ఆంధ్ర హాస్పిటల్ డాక్టర్ శరత్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఫ్యాన్స్ సభ్యులు పలకొట్టు వెంకటేశ్వరరావు, కలిదిండి కిషోర్, తాళ్లపల్లి సంపత్ కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీపై బహిరంగ చర్చకు సిద్ధం - పేర్ని నానికి టీడీపీ సవాల్

డీఎస్సీలో ఎలాంటి అవకతవకలు లేవు – టీడీపీ కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శి.. విరంకి, గోపు,




మచిలీపట్నం : డీఎస్సీ నియామకాలపై వైసీపీ నేత పేర్ని నాని చేస్తున్న ఆరోపణలు నిరాధారమని, టీడీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, గోపు సత్యనారాయణ ఆరోపించారు. ఆయనకు బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ, డీఎస్సీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందన్నారు. 148 రోజుల్లో 16,345 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్‌దే అన్నారు.వైసీపీ హయాంలో ఉపాధ్యాయులను వైన్ షాపుల వద్ద విధులకు వాడారని, ఇప్పుడు లోకేష్ ఉపాధ్యాయులకు సింగపూర్‌లో శిక్షణ ఇప్పిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు మోటమర్తి బాబా, కోస్తా మురళీకృష్ణ, వసంత కుమారి పాల్గొన్నారు.

## గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగింపు
## సాంకేతిక సమస్యలతోనే జాప్యం..
## పరిష్కార బాధ్యత తనదేనని వెల్లడించిన ఎమ్మెల్యే

అలాంటి ఆందోళనఆందోళన అవసరం లేదు

రైతులు, డాక్టర్ రాజమోహన్ రావుకి ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి



బాపట్ల జిల్లా జూలై 28 గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించే పనుల్లో జాప్యం జరుగుతుండటంపై రైతుల నుంచి వ్యక్తమవుతున్న ఆందోళనలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టత ఇచ్చారు. పనుల్లో నెలకొన్న జాప్యానికి ఎలాంటి నిర్లక్ష్యం కారణం కాదని, కేవలం సాంకేతిక సమస్యల వల్లే ఆలస్యం జరుగుతోందని ఆయన వివరించారు. ఈ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని తెలిపారు.రైతులు ఆందోళనలు, ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రైతులు, రైతు సంఘం ప్రతినిధి డాక్టర్ కొల్లా రాజమోహన్ రావు కి ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ప్రతి ఒక్క రైతుకూ సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధన దిశగా అధికార యంత్రాంగం మరింత వేగంగా, సమన్వయంతో పని చేస్తుందని చెప్పారు. ఛానల్ పొడిగింపు పనులు పూర్తయితే పర్చూరు పరిధిలోని అనేక గ్రామాల్లో దీర్ఘకాలంగా ఉన్న సాగునీటి, త్రాగునీటి కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. రైతులతోపాటు రాజమోహన్‌రావు కూడా ఎమ్మెల్యే ఏలూరి కీలక విజ్ఞప్తి చేశారు. పనుల్లో నెలకొన్న సాంకేతిక ఆటంకాలను అధిగమించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని పేర్కొన్నారు. తాను వ్యక్తిగతంగా ఈ వ్యవహారంపై దృష్టి సారించి, పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటానని పునరుద్ఘాటించారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.